

# రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 38
సహర్
ఉ॥ 04 : 55

## అంత రాష్ట్ర సరిహద్దు జిల్లాల యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి

పలు జిల్లా కలక్టర్లతో.. దాసరి హరిచందన,ఎస్ వెంకట్రావు



16లో...


# నల్లగొండ వార్త






నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 29, మార్చి 2024 16 పేజీలు


# లోక్‌సభ అభ్యర్థుల ఖరారు

- ఇక ప్రచారంపై ఫోకస్
- కొనసాగుతున్న చేరికలు
- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా కిరణ్‌కుమార్‌రెడ్డి





2లో...

**ప్రభాతవార్త, సూర్యాపేట :** చర్చలు, సమాలోచనలు, అభిప్రాయ సేకరణ అనంతరం ఎట్టకేలకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లో ప్రధాన రాజకీయ పక్షాలు అభ్యర్థులను ఖరారు చేశాయి. కొద్ది రోజులుగా భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థిని ఎవరిని ప్రకటిస్తారనేది ఉత్కంఠను రేపింది. ఎట్టకేలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ ప్రకటించింది. దీంతో నల్గొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ప్రకటించి ఇక ప్రచారంపై ఫోకస్ పెట్టేందుకు సమాయత్తమవుతున్నాయి. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కే.రఘువీర్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, బీజేపీ అభ్యర్థి శానంబోడి సైదిరెడ్డి పేర్లు ఖరారు అయిన సంగతి తెలిసిందే. భువనగిరి లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అభ్యర్థిత్వాలను ఖరారు చేశారు.







# పల్లెల్లో ప్రబలుతున్న విష జ్వరాలు

- జ్వరం, కీళ్లనొప్పులతో బాధపడుతున్న ప్రజలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల వైద్యాధికారులు
- పిహెచ్‌సిలో అందుబాటులో లేని డాకర్లు, సిబ్బంది

**హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 28 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ మండలంలోని పలు గ్రామాలలో విష జ్వరాలు ప్రబలుతూ ప్రజలకు జ్వరం, ఒళ్లు, కీళ్లనొప్పులతో బాధపడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు క్యూలు కడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. గత ఫిబ్రవరి మాసం నుండి మండల ప్రజలు ఈ వైరల్ ఫీవర్స్‌తో ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాలలో వైద్యశాఖ ఆధ్వర్యంలో తూ.తూ మంత్రంగా హెల్త్ క్యాంపులు నిర్వహించి జ్వర బాధితుల నుండి రక్త నమూనాలు సేకరించారు. సేకరించిన రక్త నమూనాల రిపోర్ట్‌లు బాధితులకు ఇవ్వటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజాపాలన అధికారులచే ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు తీసుకొని ప్రజలను జ్వరాలబారిన పడకుండాచూడాలని కోరుతున్నారు.

2వ పేజీలో...

**గుండాల, ప్రభాతవార్త :** ఆరుగాలం చెమటోడ్చి పండించిన రైతులకు దక్కాల్సిన హమాలీ చార్జీలు నిలిచిపోయాయి. ఎన్నో వ్యయప్రసాలను ఎదుర్కొని కంటింకి రెప్పలా కాపాడుకుని దాన్యాన్ని అమ్ముకున రైతలులకు రూ.5.25ల చొప్పున హామీలు చార్జీలు చెల్లించాల్సి ఉంది. 2017 -2018 మొదలుకొని 2023 -2024 ఖరీఫ్ వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 3271. 964 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నిరైతుల నుంచి కొనుగోలు చేశారు. ఇందుకు గాను రైతులకు సుమారుగా రూ.17,17,41,727లు రైతులకు హమాలీ చార్జీల కింద చెల్లించాల్సి ఉంది. ఏడేండ్లు గడిచిపోతున్నారైతులకు ఎదురుచూపులే మిగిలాయి. తప్ప నయా పైసా రైతులకు అందిన దాఖలాలు లేవు, ఇదిలా ఉండగా ఎండకు ఎండుతూ, వానను తడుస్తూ కంటికి రెప్పలా కాపాడుకుని పండించిన ధాన్యాన్ని తూకం వేసే సందర్భంలో రైతులే క్వింటాలకు రూ.40 నుంచి రూ.44ల వరకు చెల్లిస్తున్నారు.



# ఏడేండ్లుగా ఎదురుచూపులే..!

2లో...

- అన్నదాతలకు దక్కని హమాలీ కమీషన్‌లు
- జిల్లాలో పేరుకుపోయిన రూ.17.17కోట్లు

# లోక్‌సభ అభ్యర్థుల ఖరారు

మొదటి పేజీ తరువాయి

చివరిగా భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి పేరును ఖరారు చేయడంతో ప్రధాన రాజకీయ పక్షాలు పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించి ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యైహాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు, నల్గొండ లోక్‌సభ స్థానంలో మూడు రాజకీయ పక్షాలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకే టిక్కెట్లు కేటాయించారు. భువనగిరి లోక్‌సభ స్థానంలో బీజేపీ, బీఆర్ఎస్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి టిక్కెట్లు కేటాయించగా కాంగ్రెస్ మాత్రం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి టిక్కెట్లు కేటాయిస్తూ నిర్ణయించింది. మొదటి నుంచి కాంగ్రెస్ కూడా బీసీకు టిక్కెట్ ఇస్తారని ఆశించినప్పటికి అందుకు భిన్నంగా పార్టీ అధిష్టానం కిరణ్‌కుమార్‌రెడ్డికి టిక్కెట్ కేటాయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన అనుచరుడుగా, టీపీసీసీ ఉపాధ్యక్షుడుగా భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో రెండేళ్ళుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని టిక్కెట్ వరించింది. మొదటి నుంచి కూడా టిక్కెట్ కోసం ఆయన ఎంతగానో కృషి చేస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్న కుమారుడు కోమటిరెడ్డి సూర్యపవన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడంతో ఆయనకు టిక్కెట్ ఇస్తారని ప్రచారం జోరుగా సాగింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మిని ఎన్నికల బరిలో నిలుపుతారని చర్చ జరిగింది. ఆ తరువాత తాము ఎంపీ టిక్కెట్ అడగడం లేదని రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో భువనగిరి టిక్కెట్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని వరించింది. తెరపైకి వచ్చిన బీసీ అంశం కిరణ్‌కుమార్‌రెడ్డి పేరు ఖరారుతో ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడ్డట్లు అయ్యింది. బీసీ వ్యక్తికి భువనగిరి టిక్కెట్ ఇవ్వాలని పలువురు కాంగ్రెస్ నాయకులు కోరినప్పటికి చేరిన ప్రయత్నాలు ఫలించలేదు. కిరణ్‌కుమార్‌రెడ్డి స్వగ్రామం తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం. హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లమా పూర్తి చేశారు. 2008 -2009లో జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు. 2007 -2008 వరకు రాహుల్‌గాంధీ టీం అయిన డిస్కవరీ ఇండియా టాస్క్‌ఫోర్స్ సభ్యుడు, హమ్ ఆద్మిక సిపాహి నేషనల్ కో.ఆర్డినేటర్‌గా పనిచేశారు. 2005 -2006 వరకు ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరిగా పనిచేశారు. 2009 నుంచి 2011 వరకు జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2017 నుంచి 2021 వరకు టీపీసీసీ అధికార ప్రతినిధిగా పనిచేశారు. 2021 నుంచి నేటి వరకు టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తుండడంతో భువనగిరి ఎంపీ టిక్కెట్ పార్టీ అధిష్టానం ఆయనకు కేటాయించి ఎన్నికల బరిలోకి దింపింది. అభ్యర్థుల ఖరారుతో రాజకీయ పార్టీలు ఇక ప్రచారంపై దృష్టి సారించాయి. సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజల ముందుకు వెళ్ళేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ మ్యానిఫెస్టోలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతో పాటు జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని 25 హామీలను విస్తృతంగా ఎన్నికల్లో ప్రచారం చేసి గెలుపొందేందుకు ప్రయత్నిస్తుంది. ప్రభుత్వ ప్రభుత్వ అవినీతిని కూడా ఎన్నికల ప్రచారంలో ఆయుంగా ఉపయోగించుకుని గెలుపొందేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తుంది. ఇకపోతే బీజేపీ కూడా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని దేశాభివృద్ధికి బీజేపీ అధికారంలోకి రావడమే శరణ్యమని ప్రజలకు తెలియజేయనున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతిని సైతం ప్రజలకు వివరించేందుకు బీజేపీ పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ మాత్రం ఒకవైపు బీజేపీని, మరోవైపు కాంగ్రెస్‌ను విమర్శిస్తూ ఎన్నికల ప్రచారంలోకి దిగుతున్నారు. శాసనసభ ఎన్నికల్లో దెబ్బతిన్న బీఆర్ఎస్ కోల్పోయిన పట్టును సాధించేందుకు ప్రయత్నిస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకునే దిశగా పావులు కదుపుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఇరువురు మంత్రులుకోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నలమాద ఉత్తమ్‌కుమార్‌లు లోక్‌సభ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని రెండు స్థానాల్లో గెలిచేందుకు ఇప్పనే ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ నెల 30న హుజూర్‌నగర్ నియోకజవర్గం మఠంపల్లి మండల కేంద్రంలో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ శ్రీపాద మపార్టీ అగ్రనాయకులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు ఇదిలా ఉండగా అభ్యర్థుల పేర్లు ఖరారు కావడంతో ఆయా పార్టీల్లోకి చేరికల పర్వం కూడా ఊపందుకుంది. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుంచి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు చేరుతున్నారు ఎన్నికల్లో గెలుపొందేందుకు కుఅంరకాంగ్రెస్‌లోకి చేర్చుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండడంతో ఆకర్షితులైన పలు పార్టీల కార్యకర్తలు టకాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఏది ఏమైనప్పటికి ఇప్పటికే అభ్యర్థుల ఎంపికలు పూర్తి అవ్వడంతో ప్రచారం హోరెత్తింది.

## నారాయణ రామచంద్రారెడ్డి మృతి పట్ల పలువురి సంతాపం

పెన్‌పహాడ్, 28మార్చి,(ప్రభాతవార్త):

మండల పారాలీగల్ వాలంటీర నారాయణ రామచంద్రారెడ్డి (68) చెందడంతో ఆలిండియా పారా లీగల్ వాలంటీర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల సునీల్,ఉపాధ్యక్షులు ఒగ్గు సోమన్నలు సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ పరంగా ప్రజల హక్కులపై నారాయణ రామచంద్రారెడ్డిజిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారని,అన్యాయం జరిగిన వెంటనే స్పందించి వారి హక్కులకోసం నిరంతరం కృషి చేశారని,ఆయన మృతి బాధాకరం అన్నారు.వారి ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సంతాపం తెలిపినవారిలో పారాలీగల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుద్దేటి వెంకన్న, సిఆర్‌పిఎఫ్ జిల్లా కన్వీనర్ జంపాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇన్చార్జ్ మామిడి మైసయ్య, మండల కన్వీనర్ వరకాల అంజయ్య, వాలంటీర్లు ,మోహన్‌రావు,ధర్మారెడ్డి, డిఎల్ఎస్ఎ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## రాజాపేట మండలంలో నెలరోజుల నుండే ప్రారంభమైన తాగునీటి సమస్య

### మండలానికి మిషన్ భగీరథ ద్వారా 40శాతం నీటి సరఫరా తగ్గింపు

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిష్కారం

### తొమ్మిది గ్రామాలకు రూ.23లక్షల మంజూరు

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలంలో సగం గ్రామాలలో తాగునీటి సమస్య నెలరోజులు ముందే ప్రారంభం కావడంతో ముందస్తుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రూ.23లక్షలు మంజూరు చేసి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. రాజాపేట మండలానికి మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటిలో 40శాతం తగ్గించడంతో ఒకింత సమస్య నెలకొంది. మండలంలోని కొత్తజాల, మల్లగూడెం, పాముకుంట, పుట్టగూడెం, జాల, నరసాపురం, బొందుగుల, బసంతాపురం, చల్లూరు గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తగా ఎంపీఓ దినకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బి.వెంకటరమణ నివేదికను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అందజేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా ఆయా గ్రామాలకు నీటి సమస్య పరిష్కారం కోసం అవసరమయ్యే రూ.23లక్షలు వెంటనే మంజూరు చేశారు. కొత్తజాలలో రూ.3లక్షలతో, బోర్వెల్ పంపుసెట్ పైప్ లైన్ ఏర్పాటు చేయగా, మల్లగూడెంలో రూ.3లక్షల10తో బోర్వెల్ పంప్ సెట్ పైపులైన్ ఏర్పాటు చేశారు. పాముకుంట గ్రామాల్లో 2,50,000తో పంపుసెట్ పైప్ లైన్ ఏర్పాటు చేయగా, పుట్టగూడెం గ్రామంలో రూ.3లక్షలతో బోర్వెల్ పంప్ సెట్ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. జాల గ్రామంలో రూ.2.70లక్షలతో పంపుసెట్ పైప్ లైన్, నరసాపురం గ్రామంలో రూ.2,90,000లతో బోర్వెల్ పంప్ సెట్ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. బొందుగుల గ్రామంలో రూ.2లక్షలతో పంపుసెట్ పైప్ లైన్ నిర్మించగా బసంతాపురం గ్రామంలో రూ.1,50,000లతో పైప్ లైన్ ఏర్పాటు చేశారు. చల్లూరు గ్రామంలో రూ.2లక్షలతో పైప్ లైన్ ఏర్పాటు చేయగా మండలంలోని అన్ని గ్రామాలలో ప్రస్తుతం తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మిషన్ భగీరథ నీటిని మండలంలోని అన్ని గ్రామాలకు 21 ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా 117.718 కిలోమీటర్లు పైప్ లైన్ వేసి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 23 గ్రామపంచాయతీలు ఉండగా పది రోజులకోసారి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచి క్లోరినేషన్ చేస్తున్నట్లు ఎంపీవో దినకర్ చెప్పారు. తాగునీటి సమస్య ఏర్పడినట్లయితే సంబంధిత ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వెంటనే తెలియజేస్తే నివారణ చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. మరో ఏడు బోర్లను ఫ్లెషింగ్ చేసి ప్రజలకు నీళ్లు అందిస్తున్నట్లు తెలిపారు. నీటి ఎద్దడి సమస్య పరిష్కారం కోసం అవసరమైతే సమీప రైతుల వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకునేందుకు కలెక్టర్ అనుమతి కూడా కోరనున్నట్లు దినకర్ చెప్పారు. ప్రస్తుతం 600 ఫీట్ల లోతులో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, సాగునీటికి ఒకింత సమస్య ఉన్నట్లు మండల ప్రజలు, రైతులు చెబుతున్నారు.




# పల్లెలలో ప్రబలుతున్న విష జ్వరాలు

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా ఒకవైపు వర్షాలు లేక పంటలు పండక ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉంటూ ఈ విష జ్వరాలతో మరోవైపు బాధపడుతూ ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లలేక ప్రభుత్వ ఆస్పత్రులకు వెళితే అక్కడ వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేక అవస్థలు పడుతున్నారు. హుజూర్‌నగర్ మండలం లోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన కేంద్రంలో వైద్య సిబ్బంది గత కొంతకాలంగా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తమకు నచ్చిన సమయం లో ఆరోగ్యకేం ద్రానికి వస్తూ ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వొదిలేస్తున్నారని విమర్శలు వినిపిస్తునా ్నయి. గురువారం లింగగిరి పిహెచ్‌సిని సందర్శించగా ఉదయం 11గంటలకు అక్కడ మండల వైదా ్యధికారి, రెగ్యులర్ ఫార్మసిస్ట్, సిహెచ్ఎన్, హెల్త్ అసిస్టెంట్, అలా అన్ని గదుల్లో ఖాళీ కుర్చీలే దర్శనమిచా ్చయి. హెచ్ఈవో, ల్యాబ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ మాత్రమే విధుల్లో ఉన్నారు. ఇదే విషయంపై మండల వైద్యాధికారి పుష్పలతను ఫోన్‌లో సంప్రదించగా నేను సెలవులో ఉన్నాన హుజూర్‌నగర్ బస్తీ దవాఖానా డాక్టర్ కళ్యాణి లింగగిరి పిహెచ్‌సికి అదనపు విధులు కేటాయించారని తెలిపారు. కానీ అప్పటికీ ఆమె డ్యూటికి రాలేదు. ఒకవేళబస్తీ దవాఖాన డాక్టర పిహెచ్‌సిలో విధులకు హాజరైతే మరీ బస్తీ దవాఖానాలో ఎవరు విధులు నిర్వహిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. అదే విధంగా లింగగిరి పిహెచ్‌సిలో ఇద్దరు హెల్త్ అసిస్టెంట్లు పని చేస్తున్నారు. కానీ ఆ ఇద్దరిలో ఏ ఒక రు కూడా





గురువారం ఉదయం 11 గంటలైనా విధులకు హాజరుకాలేదు. ఇదే పిహెచ్‌సిలో సిహెచ్ఎన్ అధికారిగా పనిచేస్తున్న పద్మ సమయపాలన పాటించకుండా తమ ఇష్టానుసారంగా ఆరోగ్యకేంద్రానికి వస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు అంటున్నారు.

**తీరు మారని సిబ్బందిపై చర్యలు తీసుకుంటారా...?**

లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పనితీరులో మార్పులు రావడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 11గం.ల సమయం అయినా వైద్య సిబ్బంది రావడం లేదని, వచ్చినా నర్స్, ఫార్మసిస్ట్లు అన్నీ తామై వ్యవహరిస్తున్నారని, సిబ్బంది సమయానికి రాకుండా వ వ్యవహారాన్ని చక్కబెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా తీరుమారని సిబ్బందిపై చర్యలు తీసుకుంటారా..లేదా అనేది వేచి చూడాలి

# ఏడేండ్లుగా ఎదురుచూపులే..!

మొదటి పేజీ తరువాయి

ఏండ్లు గడిచిపోతున్నా రైతులకు చెల్లించాల్సిన హమాలీ చార్జీలు చెల్లించడానికి అధికార యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తున్నారే తప్ప నయాపైసా చెల్లించిన పాపాన పోలేదు. 2017 -2018 సంవత్సరంలో ఖరీఫ్ పంటలో 11,5700ల మెట్రిక్ టన్నులు, రబీ పంటలో 205581 మెట్రిక్ టన్నులు ధాన్యం, 2018 -2019 ఖరీఫ్ పంట కాలంలో 169499 మెట్రిక్ టన్నులు రబీ పంట కాలంలో 204845 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేశారు. అలాగే 2019 -2020 ఖరీఫ్ పంట కాలంలో 189822 మెట్రిక్ టన్నులు, రబీ పంట కాలంలో 318346 మెట్రిక్ టన్నులు, 2020 -2021 ఖరీఫ్ పంట కాలంలో 202668 మెట్రిక్ టన్నులు, రబీ పంట కాలంలో 423622 మెట్రిక్ టన్నులు, 2021 -2022 ఖరీఫ్ పంట కాలంలో 283054 మెట్రిక్ టన్నులు, రబీ పంట కాలంలో 205451 మెట్రిక్ టన్నులు, 2022 -2023 ఖరీఫ్ పంట కాలంలో 283133 మెట్రిక్ టన్నులు రబీ పంటకాలంలో 404349 మెట్రిక్ టన్నులు, 2023 -2024 ఖరీఫ్ పంట కాలంలో 265197 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి 6234.49 కోట్లను రైతుల ఖాతాలో జమ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏడేడ్లుగా నిలిచిన హమాలీ చార్జీలను రైతుల ఖాతాలో జమ చేసి త్వరలో కొనుగోలు చేయనున్న యాసంగి పంట కాలంలో రైతులకు ఏ మేరకు హమాలీ చార్జీలు చెల్లించేలా మార్గదర్శకాలను ఎప్పుడు జారీ చేస్తారో వేచి చూడాల్సిందే.

## బిజెపి గెలుపు కోసం పాటుపడాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 28 ప్రభాతవార్త

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం పాటుపడాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి అన్నారు. సంస్థాన్‌నారాయణపురంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అధ్యక్షతన మండల పదాధికారులు, ముఖ్య నాయకుల సమా వేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి మోడీ మూడో సారి అధికారం చేపట్టేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్, జక్కలి రాజు, సూరపల్లి శివాజీ, భాస్కర నర్సింహా, వంగరి



రఘు, దాసోజు వెంకటాచారి, బండమీది కిరణ్, కొర్ర శంకర్ చౌహాన్, నందగిరి జగత్, కుకుడాల మహేందర్‌రెడ్డి, జక్కర్తి బిక్షం, గొల్లూరి యాదగిరి సాగర్, సంపతి సుధాకర్‌రెడ్డి, బూస శ్రీనివాస్, జక్కర్తి నర్సింహా, చిలుకూరి శ్రీను, సూరపల్లి జవహార్, రాపర్తి ప్రదీప్‌గౌడ్, వీరమల్ల జంగయ్య, అచ్చిని ప్రవీణ్ తదితరులున్నారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త



యువకుడు ఉరివేసుకని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బీబీనగర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఎన్.రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోచంపల్లి మండలం పల్లాయిపల్లి గ్రామానికి చెందిన మిర్యాల నరసింహా(26) గురువారం ఉదయం వ్యక్తిగత కారణాలతో మండల కేంద్రంలోని పంచముఖి వెంకచర్‌లోని విద్యుత్ హైటెన్షన్ కరెంటు పోలుకు తాడుతో ఉరివేసుకుని మృతి చెందాడు. తల్లి మిర్యాల చంద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## బాలికలు స్వతంత్రంగా జీవించాలి

: చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ మహతి వైష్ణవి

చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త



ఉన్నత విద్యను అభ్యసించే క్రమంలో బాలికలకు ఎన్నిక కష్టాలు, అడ్డంకులు ఎదురైనా అదిగమించేందుకు ముందుకు సాగాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ మహతి వైష్ణవి అన్నారు. చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాల ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రేజింగ్ ఇండియా పథకంకు ఎంపికైన సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని పలు అంశాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ప్రముఖ గైనకాలజీ వైద్య నిపుణులు అలివేలు మాట్లాడుతూ కౌమార దశ గురించి వివరించారు. ఆ దశలో కలిగే అనేక మార్పుల గురించి అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థినీలకు అవగాహన కల్పించిన జడ్జీ మహతి, డా॥అలివేలులకు పాఠశాల ప్రధానాచార్యులు సరోజమ్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవాల గోడ పత్రికల ఆవిష్కరణ

బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రూపొందించిన గోడ పత్రికలను ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చెరుకుల అచ్చయ్యగౌడ్, ఎంపిటిసి గండు వసంత బసవయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్‌టెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి ఇంద్ర, కమిటీ సభ్యులు చెరుకు బాలరాజు, కున్నోజి లక్ష్మీనారాయణ, పొన్న పాండు, ఇటికాల శంకరయ్య, బూరుగుపల్లి చిన్న నర్సింహా, చింతల మహేందర్, ఆరె నరసింహా, నాలమల్ల ప్రభాకర్‌రెడ్డి, నకిర్త అశోక్, యాకరి రమేష్, వట్టిపెల్లి కుమార్, మార్త కృష్ణ, బురుగుపల్లి దశరథ, పందుల రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి పూజారి శ్రీనాధ్‌చారి తదితరులున్నారు.

## పుస్తెల తాడు చోరీ కేసును ఛేదించిన పోలీసులు

చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త

కొడుకు కోసం వచ్చి తల్లి మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసును అపహారించుకెళ్లిన సంఘటను పోలీసులు గురువారం ఛేదించారు. చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తంగడపల్లిలోని వినాయక నగర్ కాలనీకి చెందిన రాచకొండ పుష్పమ్మ ఇంటికి ఈ నెల 25న గుర్తు తెలియని వ్యక్తి వచ్చాడు. తన కుమారుడు గిరి గురించి అడిగారు. అతను షాపు వద్ద ఉన్నాడని తెలిపానని, తన పక్క పోర్షన్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ఆమె అటుగా ఎందుకు వెళ్తున్నామని అడుగుతున్న తరుణంలో ఒక్క సారిగా ఆమె మెడలో ఉన్న 3 తులాల బంగారు గొలుసును అపహారించుకుని వెళ్లాడు. అదే సమయంలో పక్క ఇంటి వరైన దాసోజు స్వప్న అతడిని పట్టుకునే ప్రయత్నం చేయగా వెంట తెచ్చుకున్న మోటార్ సైకిల్‌పై బొద్రాయి ప్రాంతంలో తప్పించుకుని వెళ్లిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు బాదిత మహిళ రాచకొండ పుష్పమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేయగా డి.నాగారం గ్రామానికి చెందిన సిలివేరు ప్రవీణ్(30)గా గుర్తించి అరెస్టు చేసి విచారించగా చేసిన చోరీని ఒప్పుకున్నాడు. అతడి వద్ద నుంచి 3 తులాల బంగారు పుస్తెల తాడు, రూ.60 వేల నగదును స్వాదీనం చేసుకుని గురువారం కోర్టుకు హాజరు పర్చినట్లు సిఐ తెలిపారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 28:



అనుముల మండలం పేరూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డీఈవోగా గోపినబోయిన నిహారిక, ఎమ్ఈవోగా వై.రాంప్రసాద్, తహసీల్దార్‌గా సీహెచ్ రమ్య, ఎంపీడీవోగా షేక్ అసిఫా, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సౌమ్యలు వ్యవహారించారు. అనంతరం విద్యార్థులే ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహారించి కన్నుల పండుగగా తమ విధులను అబ్బురపరిచే విధంగా నిర్వహించి గ్రామ ప్రజల అత్మీయ ప్రశంసలను అందుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాఉలు కోల్లోజు సాయిశ్రీ, సహాపాధ్యాయులు బొమ్మరబోయిన స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్ వనజాకుమారి, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన మాఈ సీఎల్‌పీ నేత జానా

హాలియా, ప్రభాతవార్త. మార్చి 28:



అల్వాల ఎక్స్‌రోడ్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనునాయక్ అకాల మృతి చెందడంతో గురువారం మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి అయన పార్థిదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాను కల్పించారు. అయన వెంట కాంగ్రెస్ నాయకులు కర్నాటి లింగారెడ్డి, శంకర్‌నాయక్, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండునాయక్, నెర్మటి వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా తాడూరి పరమేష్

చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త



చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికల్లో ఉపాధ్యక్ష పదవికి గురువారం నిర్వహించిన ఎన్నికల్లో తాడూరి పరమేష్ ఘన విజయం సాధించారు. మొత్తం 39 ఓటర్లకు గాను తాడూరి పరమేష్‌కు 27 ఓట్లు రాగా ఆయన సమీన ప్రత్యర్ధి గంగదేవి రవీందర్‌కు 12 ఓట్లు రావడంతో 15 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు కానుగు వెంకటయ్య, రాధాకృష్ణ, శంకరయ్యలు తెలిపారు. కాగా నూతన ఉపాధ్యక్షునిగా ఎన్నికైన తాడూరి పరమేష్ మాట్లాడుతూ నా ఎన్నికు సహకరించిన తోటి అడ్వకేట్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. న్యాయవాదుల సమస్యలపై తనవంతు పోరాటాలు చేసి సాధించుకునేందుకు పాటుపడతానన్నారు.

## బీబీనగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త:** బీబీనగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సం.రానికి రెగ్యూలర్‌తో పాటు 6,7,8,9 తరగతుల్లో అందుబాటులో ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఈ నెల 30వ తేదీ వరకు చేసుకోవాలని జిల్లా రీజియర్ సమన్వయ అధికారిణి ఎన్.రజని, ప్రిన్సిపల్ జి.కల్పన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినీలు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 21వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఓర్సు నరసింహారావును పరామర్శించిన నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

**నాగార్జునసాగర్, మార్చి 28, ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓర్సు నరసింహ రావును గురువారం నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన నరసింహరావు ఆరోగ్య గురించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. వీరితో పాటుగా కిషోర్, శివ తదితరులు ఉన్నారు.



## ఓటర్లకు అవగాహన

బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త




అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలన్న లక్ష్యంతో ఎన్నికల కమిషనర్ ముందుకు సాగుతుందని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. క్రమ బద్దమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా అవగాహన కల్పించారు. ర్యాలీలు నిర్వహించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఈ కారక్యక్రమంలో ఎంపిఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సిసి శ్రీలత, విఓఎలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# నీటి ఎద్దడిపై ప్రత్యక్ష సమావేశం

**మునగాల ప్రభాతవార్త:**

మండలంలో మంచినీటిపై గురువారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి శిరీష మాట్లాడుతూ.. అధికారుల అందుబాటులో ఉండి పని చేయాలన్నారు. గురువారం మండల స్థాయి గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమావేశం నిర్వహించడం జరిగింది. గ్రామపంచాయతీలో మంచినీటి ఎద్దడి నివారణ చర్యలకు జిల్లా కలెక్టర్ మరమ్మతుల కోసం మంజూరి పనులు త్వరితగతిన పూర్తి చేసి గ్రామాలలో మంచినీరు అందించుటకు తెలియజేశారు. లేబర్ మొబిలైజేషన్, ఎన్‌పీసీఐ అకౌంట్‌లో పూర్తి చేయుటకు నర్సరీ నిర్వహణ గురించి ఆదేశించారు. జీపీడీపీ, పీడీఐ, పారిశుద్ధ్యం ఎన్నికల ప్రవర్తన




నియమావళిని పాటించవలసిందిగా, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వమణ, సమయపాలన పాటించవలసిందిగా ఆదేశించి ఉన్నారు. సమావేశంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ భూపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి అనుగ్రహంతో కోదాడ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో గురువారం శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవాలయ శిలాన్యాసము శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఆలయ కిమటీ సభ్యులు మల్లయ్య యాదవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ



సభ్యులు మేళ్లచెరువు కోటేశ్వరరావు, పైడిమర్రి వెంకటనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధు, మునగాల మండల పార్టీ అధ్యక్షులు రమేష్, బీఆర్‌ఎస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులు ఫుట్ పాత్ ఆక్రమిస్తే చర్యలు తప్పవు

: ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

-కోదాడ ప్రధాన రహదారిపై ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** వీధి వ్యాపారులు ఫుట్ పాత్‌ను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఫుట్పాత్‌ని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవనం గడిపేందుకు వ్యాపారాలు చేసుకోవాలి, కానీ రోడ్డును ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని వ్యాపారులకు సూచించారు. నడక రహదారిని ఆక్రమించడం మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ పోలీస్ ఈ చర్యలు చేపట్టిందన్నారు. పోలీసులకు వీధి వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కొంగర వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు

**అనంతగిరి ప్రభాతవార్త:**

గురువారం ఉదయం సుమారు 8:15 గంటల సమయంలో తమ్మర బండ పాలెం గ్రామ శివారులో కారు నెంబర్ టీఎస్ 29 టీబీ 7303, డ్రైవరు చినసంగు అఖిలాష్ తన కారుని అతివేగంగా, ఆ జాగ్రత్తగా నడుపుతూ, ఖమ్మం వైపు నుండి కోదాడకు వెళ్తూ, తన ముందు ఉన్న ఆటో టీఏ 04 యుఈ 1431ను క్రాస్ చేయబయి ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ నెంబర్ ఏపీ 05 సీఏ 3763 గల దానిని టక్కర్ ఇచ్చి ఆదే సమయంలో ఆటోకు కూడా టక్కర్ ఇవ్వగా, ఆటో నడుపుతున్న ఓర్సు మహేష్, మోటార్ సైకిల్ నడపుతున్న సత్యంలకు రక్త గాయాలు అయ్యాయి. ఈ విషయంలో ఆటో డ్రైవర్లు తండ్రి ఓర్సు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ తెలిపారు.

# బరాకత్ గూడెం వైన్స్‌లో చోరీ

**మునగాల ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బరాకత్ గూడెం వైన్స్‌లో చోరీకి పాల్పడిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బరకత్ గూడెంలోని లోఈశ్మ గణపతి వైన్స్‌లో రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పైకపు రేకుల నుండి చొరబడి వైన్స్‌లో ఉన్నటువంటి 75వేలు విలువ గలిగిన చోరీకి పాల్పడినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ

**మునగాల ప్రభాతవార్త:**



మునగాల మండలం పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన మండల స్రపత్యేక అధికారి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శిటీస చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రంలో రెండు సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొత్తం 267 మంది విద్యార్థుల సంఖ్యకు 264 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నట్టు చెప్పారు. ముగ్గురు విద్యార్థులు పరీక్షలు హాజరు కాలేదు అన్నారు. ఆమె వెంట మండల తహసిల్దారు ఆంజనేయులు, మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, హెచ్ఎం, పరీక్ష విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంతోత్సవం

**మునగాల ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రేపాలలో గురువారం లక్ష్మీ నరసింహ స్వామి ప్రాంగణంలో వసంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తూ ఒకరికొకరు కుంకుమ చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య వసంతోత్సవ కార్యక్రమం చేపట్టారు. తొలుత అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ అర్చకులు రామకృష్ణ చార్యులు చైర్మన్ సారిక రామయ్య, సీతారాములు, పొనుగోటి రంగా సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

**నడిగూడెం, మార్చి28,ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన పలువురు గురువారం బీజేపీలో చేరారు. పార్టీ కండువాలను కప్పి వారిని ఆహ్వానించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతం గా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లతీఫ్, శోభారాణి, పాపయ్య, మేకల నాగరాజు, గురవయ్య, వర్మ, వీరన్నగౌడ్, ఉపేందర్, నాగయ్య, వెంకటేశ్వర్లు, ఉదయ్‌కిరణ్, కృష్ణప్రసాద్, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి

**నడిగూడెం, మార్చి28,ప్రభాతవార్త :**



నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహాకార సంఘం మహాజన సభ గురువారం రత్నవరం గ్రామంలో జరిగింది. సింగిల్‌విండో చైర్మన్ కొల్లు రామారావు మాట్లాడుతూ .. అందరిని కలుపుకుపోతూ పార్టీలకు అతీతంగా సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను అర్హులందరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. సంఘ అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. స్వల్ప దీర్ఘకాలిక రుణాలు, లావణ్య నష్టాలను సభ్యులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాములు, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, డైరెక్టర్‌లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల తనిఖీ

**నడిగూడెం, మార్చి28,ప్రభాతవార్త :**

స్థానిక 10వ తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం అధికారులు తనిఖీ చేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల కేంద్రాలలో గురువారం జరిగిన జీవశాస్త్రం పరీక్షకు 298 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, ఎంఈవో సలీం షరీఫ్, తదితరులు కేంద్రాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఛీఫ్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ సూపరింటెండెంట్లుఉ సీ.హెచ్ దనవిజయలక్ష్మి, శోభన్‌బాబు, డిపార్టు మెంటల్ ఆఫీసర్‌లు రాములు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డగా మీ సేవకునిగా వస్తున్న ఆశీర్వదించండి

- నల్లగొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణారెడ్డి

నల్లగొండ అర్బన్, మార్చి 28, (ప్రభాతవార్త):-

పేదింటి పెద్ద బిడ్డగా, మీ సేవకునిగా వస్తున్నాని ప్రజలందరూ ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కోరారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత గురువారం నల్లగొండకు తొలిసారిగా వచ్చిన ఆయన విటి కాలనీలోని తమ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను పుట్టిన ఈ గడ్డ అభివృద్ధి కోసం నా చివరి రక్తపు బొట్టు వరకు పోరాడు తూనే ఉంటానని అన్నారు. జిల్లాలో వేలాది ఎకరాలు ఎండిపోయిని రైతన్నలు ఆగమైతుంటే కాంగ్రెస్ నాయకులు దున్నపోతుపై వర్షంలా వ్యవహరిస్తూ ఏసీ గదుల్లో కులుకుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 100 రోజుల్లోనే అత్యంత



తీవ్రంగా ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ఈ కాంగ్రెస్ లాంటి ప్రభుత్వాన్ని నా 4 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు కూడా చూడలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంకె బిందల కోసమే వచ్చాడు తప్ప ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశం ఏమాత్రం లేదని పేర్కొన్నారు. పంటలు ఎండిపోయి రైతన్నలు హరిగోస పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం కేసిఆర్‌ని తిట్టేందుకే తన సమయం కేటాయిస్తున్నారని చురకలు అంటించారు. ఓ రైతు బిడ్డగా రైతన్నలు పడే ఆవేదననూ నాకు తెలుసని వారి సమస్యలపై పార్లమెంటులో పోరాడేందుకు నన్ను ఆశీర్వదించాలని మరోమారు ఆయ ప్రజలను కోరారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ కేసిఆర్ 30 రోజుల పాటు సుదీర్ఘంగా ఆలోచించి కంచర్ల కృష్ణారెడ్డిని ఎంపిక చేశారని ఆయన అన్నారు. కంచర్ల కృష్ణారెడ్డి కృషి వల్లే గత ఉప ఎన్నికల్లో హుజూర్ నగర్, నాగార్జున సాగర్ అభ్యర్థుల గెలిచారని ఆయన గుర్తు చేశారు. బీజేపి గురించి మాట్లాడడమైన శుద్ధ దండుగని బిజెపి కేవలం తన పెంపుడు కుక్కలైన ఈడీ, ఐ ఓడీలతో బెదిరిస్తే భయపడమని ఆయన హెచ్చరించారు. 400 సీట్లు వస్తాయని బిజెపి ప్రజలను మభ్యా ఎడుతుండే తప్ప గెలిచేది లేదు వచ్చేది లేదంటూ ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, కనగల్ ఎంపీపీ కరీం పాషా, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు ఒక్క పిచ్చయ్య, ఐకరం వెంకన్న, ముస్లిం జమాల్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ అర్బన్, మార్చి 28, (ప్రభాతవార్త):-



రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం నల్లగొండ పట్టణంతో పాటు కనగల్ మండలం ధర్వేశిపురంలో జరిగిన పలు వివాహాలకు హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి వెంట నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటీసీ వంగూరి లక్ష్మయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ పలువురి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి

-బొమ్మరబోయిన కేశవులు

నల్లగొండ అర్బన్, మార్చి 28, (ప్రభాతవార్త):-

పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా॥బొమ్మరబోయిన కేశవులు, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి పెద్ద గడియారం సెంటర్ వరకు మహిళలు, విద్యార్థినులతో కలిసి భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా॥కేశవులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంఐన



భారతదేశంలో కులం, మత, లింగభేదం తేడా లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించిందనీ చెప్పారు. రాజ్యాంగం కల్పించిన ఓటు అనే ఆయుధం ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుం దన్నారు. పలాన వారికి వేయాలనో ప్రలోబలకు లొంగో, ఎవరో చెప్పారని మీరు ఓటు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. మీ ఆత్మ సాక్షిగా నైతిగా ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థి నచ్చిన నాయకుడికి ఓటు వేసి దేశ ప్రగతికి బాటలు వేయాలన్నారు. అక్రమాల నిరోధం కోసం ఎన్నికల కమిషన్ తెచ్చిన సీ-విజిల్ ఆప్ డౌన్ లోడ్ చేసుకుని అక్రమాలపై మనం ఉన్న చోటు నుంచే పిర్యాదులు చేయవచ్చని వివరించారు. ఈ సందర్భంగా సీ-విజిల్ ఆప్ విని యోగం పనితీరుపై వివరించారు. పారదర్శకమైన ఎన్నికల కోసం యువత ముదుం డాలని ఈ ఎన్నికలలో వంద శాతం ఓటు వేద్దాం దేశ ప్రగతికి బాట వేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి జాతీయ అధ్యక్షుడు దుశర్ల సత్యనారాయణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గన్ శ్యామ్, సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా కోఆర్డినేటర్ తుటిపల్లి అంజి చింతపల్లి వెంకన్న, జె.హరిప్రసాద్, పి.శంకర్, రాంబాబు, ఆరునర్సున్ రాజేందర్ ప్రసాద్ సయ్యద్ అజమత్ స్కాట్ నిర్వాహకులు నరహరి, విద్యార్థులు, అధ్యాపకులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

చిట్యాల రూరల్, మార్చి 28,(ప్రభాతవార్త):





ఆటోను లారీ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరుకి తీవ్ర గాయాలు కాగా ముగ్గురుకి స్వల్ప గాయాలైన సంఘటన చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల నుంచి నార్కట్‌పల్లి వైపు వస్తున్న ప్యాసింజర్ ఆటోను వట్టిమర్తి గ్రామ శివారుకు రాగానే వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో ఆటో రోడ్డు పక్కనే నిలిపి ఉంచిన మరో లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురిలో నార్కట్‌పల్లికి చెందిన డ్రైవర్ జెట్టి యాదయ్య, వట్టిమర్తికి చెందిన పల్లపు వెంకన్నకు తీవ్రగాయాలు కాగా, వట్టిమర్తికి చెందిన పల్లపు యాదమ్మ, పల్లపు కళమ్మ, రామన్నపేట మండల భోగారంకు చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి శివారులోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

# నల్లగొండ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేస్తాం

-బిజేపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి సైదిరెడ్డి

నల్లగొండ అర్బన్, మార్చి 28, (ప్రభాతవార్త):-

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజేపికి దేశవ్యాప్తంగా 400కు పైగా సీట్లు రావడం ఖాయమని, నల్లగొండ గడ్డపైన కాషాయ జెండాను ఎగరవేస్తామని బిజేపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బిజేపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి 50 సీట్లు కూడా దక్కవన అన్నారు. మోదీ పాలనలో దేశం వెలిగిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో బీజేపికి బలం పెరిగిందని, కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల బలం తగ్గిందన్నారు. దేశంలో మూడోసారి ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో బీజేపి ప్రభుత్వం రావడం ఖాయం అని దీమా వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల అధ్యక్షులు ప్రదాని మోదీని కలిసేందుకు క్యూ కడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుతుందని ఆచరణలో శూన్యం అని విమర్శించారు. దేశంలో బిజేపి హవా నడుస్తుందని యావత్ దేశం మోదీ మూడోసారి ప్రదాని కావాలనీ కోరుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వంద రోజుల పాలనలో పురోగతి లేదని ఆరు గ్యారెంటీల స్కీం అబద్దాల స్కీం అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అదికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారంతో ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలకు త్వరలో చక్కటి మేనిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్తానని చెప్పారు. విలేకరుల సమావేశంలో బిజేపి జిల్లా అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, బండారు ప్రసాద్, సాంబయ్య, శ్రీదేవి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## పార్టీలకతీతంగా నన్ను గెలిపించాలి



**భువనగిరి ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గురువారం భువనగిరి కోర్టులోని న్యాయ వాదులను కలిసి ఓట్లు అడిగారు. ఎన్నికలలో తన గెలుపుకు పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగేటి విజయభాస్కర్ రెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి, దాసరి మల్లేశం, చందా మహేందర్ గుప్తా, పిట్టల అశోక్, వేముల అశోక్, చందుపట్ల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్



**చండూరు,28మార్చి,ప్రభాతవార్త:**
ఎరువుల డీలర్లు ప్రభుత్వం నిర్ధేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ అన్నారు.చండూరు మండలం క్షేత్ర పర్యటలో భాగంగా గురువారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు రైతులకు నాణ్యమై ఎరువులను ,విత్తనాలు అందించాలన్నారు.త్వరలో ప్రారంభం అయ్యే వరి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు అందరూ తమ ధాన్యాన్ని కళ్లాల వద్దే ఆరబెట్టుకుని 17 శాతం తేమ,తాలు లేకుండా తూర్పారబట్టుకుని ప్రభుత్వం నిర్ధేశించిన నాణ్యత కలిగిన ధాన్యాన్ని మాత్రమే సెంటర్‌కు తీసుకువచ్చి 2023 రూపాయల మద్దతు ధర పొందాలని కోరారు.తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయదని,రైతులు ఇటువంటివి సెంటర్‌కు తీసుకువచ్చి ఇబ్బందులు పడవద్దన్నారు.ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.రేవతి, ఏఈవో నిఖిల్ కుమార్, మౌనిక పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,28మార్చి,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం దేన్యతండా గ్రామ పంచాయతీలో,లక్ష్మణ్ నాయక్ తండా గ్రామానికి చెందిన రమావత్ రామకోటి నాయక్,మోతిబాయి కుమార్తె ప్రియాంక ,మోహన్ నాయక్ వివాహ వేడుకకు,అదేవిదంగా మాల్ పట్టణ కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో యాచారం వీరయ్యగౌడ్ కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి గురువారం దేవరకొండ శాసన సభ్యులు నూనావత్ బాలు నాయక్ హాజరై వారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి,వైస్ ఎంపిపి యాదిగౌడ్,మాజి ఎంపిపి రవి నాయక్,మాజి మార్కెట్ చైర్మన్ ముక్కమాల వెంకటయ్యగౌడ్,మాజి అధికార ప్రతినిధి సిరాజ్‌ఖాన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,ఎంపిటిసి బిక్కు నాయక్, రామావత్ మోత్యానాయక్,హరి నాయక్,ధర్మనాయక్,తుల్జా నాయక్,రమోద్ పంతు నాయక్, రవి నాయక్,లచ్చ నాయక్, కోటేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.




## భువనగిరి పార్లమెంటు స్థానంనుండి పద్మశాలి సమితి పోటీకి సిద్ధం

**చండూరు రూరల్,28మార్చి,ప్రభాతవార్త:**



పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గ స్థానంనుండి పద్మశాలి రాజ్యాధికార సమితి పోటీ చేస్తుందని ఆ సమితి రాష్ట్ర కన్వీనర్ ఏలే మహేష్ మీడియా సమావేశంలో తెలిపారు. ఇటీవల బిజెపి, కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో పద్మశాలి సామాజిక వర్గానికి సీటు కేటాయించకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఆయా పార్టీలు రాజకీయంగా పద్మ శాలీలను తొక్కివేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్మశాలీలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని,రాజ్యాధికారంలో ప్రాధాన్యత కల్పించడం లేదని వాపోయారు.తెలంగాణ వ్యాప్తంగా పద్మశాలీలను సంఘటిత పరిచి పలు నియోజకవర్గాలలో పద్మశాలీలు పోటీ చేయడానికి త్వరలో కార్యాచరణ చేపడతామన్నారు. పద్మశాలీలను విస్మరిస్తున్న పార్టీలకు ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో చెరకు విజయ్, గంజి అనిల్,ఏలె సాయి,గుర్రం నవీన్,గోపినాథ్,పున్న వినోద్,భిక్షం ,తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్

## : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

**మునుగోడు, మార్చి 28, ప్రభాతవార్త:-**
జనాభాలతో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన సీట్లు కేటాయించకుండా బీసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పీఆర్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక న్యాయం, బీసీ కులగణన పేరిట దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ కాంగ్రెస్ పాలిత ప్రాంతలలో టికెట్ కేటాయింపులో బీసీలను విస్మరిస్తుంటే ఎందుకు నోరు మెదపడంలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్లీనరా ఉదయపూర్ డిక్లరేషన్‌లో పార్లమెంట్ నియోజకవర్గానికి రెండు సీట్లు బీసీలకు ఇస్తామని ఇచ్చిన హామి ప్రకారం 34 టికెట్లు ఇవ్వాల్సి ఉండగా 21 సీట్లే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలకు గాను 9సీట్లు బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు ఇవ్వాలని బీసీ సంఘం తరుపున డిమాండ్ చేస్తుంటే ఏ రాజకీయ పార్టీలు కూడా బీసీల ఆక్షాంక్షలను పట్టించుకోవడం లేదు. పార్లమెంట్ ఎన్నికలలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండి చెయ్యి చూపిందన్నారు. భువనగిరి గడ్డ బడుగుల గడ్డ అని 92 శాతం ఉన్న బడుగు బలహీన సబ్బండ జాతులు ఉంటే కాంగ్రెస్ పార్టీ



భువనగిరి పార్లమెంట్ టికెట్ బీసీలకు ఇవ్వకుండా అగ్రకుల సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చి బీసీల పట్ల వివోత చూపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పక్క ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజా పాలన పేరతో కులపాలన చేస్తుందని, ఈ విదానాన్ని మార్చుకోవాలని హితవుపలికారు. ఆత్మగౌరవం కోసం బీసీలు పోరాడుతున్నారని కాంగ్రెస్ విదానాన్ని మార్చుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బూడిధ లింగయ్య యాదవ్, మేకల మల్లయ్య, గురిజ నర్సింహ్మా గౌడ్, ఈదులకుంటి కైలాష్ గౌడ్, జాజుల సత్యనారాయణ, రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ది స్టాండర్డ్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేట్ డే వేడుకలు

**నాగార్జునసాగర్, మార్చి 28, ప్రభాతవార్త:**




నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ స్టాండర్డ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను గురువారం కరెస్పాండెంట్ చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ, యుకేజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం వారు పట్టా, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ దిస్టాండర్డ్ పాఠశాలలో ప్రతి ఏటా గ్రాడ్యుయేట్ డే వేడుకలు నిర్వహిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యనందించడంలో మిగతా పాఠశాలలతో పోటీలో మేటిగా నిలిచామని అన్నారు. పాఠశాల విద్యార్థులకు సాంప్రదాయాలను, సామాజిక విలువలను నేర్పిస్తూ సమాజంలోని అందరూ సమానమని తెలుపు తున్నాము. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రలత, నాగమణి,రెహనా,సుభాషిణి, ఇందిరా, నిర్మల స్వరూప, మౌనిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేత

**చండూరు,28మార్చి,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన పోస్టుమాన్ మారగోని ఈశ్వరయ్య గత కొద్ది రోజుల క్రితం ప్రమావశాత్తు బైక్‌పైనుండి పడి తీవ్ర గాయాలపాలయ్యాడం. మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆశ్ర యించగా ,నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స చేయించి, వైద్య ఖర్చుల నిమిత్తం 85 వేల రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఇట్టి చెక్కును చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్ర శేఖర్ గౌడ్ గురువారం చెన్నగోని శ్రీనివాసులుకు అందజేశారు.

## ఆదిత్య న్యూరో హాస్పిటల్ ప్రారంభం



**భువనగిరి ప్రభాతవార్త:** జిల్లా పట్టణంలోని మీనా నగర్‌లో నూతనం గా ఏర్పాటు చేసిన ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిధిలుగా మాజీ ఎంపీ, బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫణిందర్ బాబు మాట్లాడుతూ.. నూతనంగా ఆదిత్య న్యూరో హాస్పిటల్‌లో జిల్లాలో ఏర్పాటు చేశామని, 24 గంటలు వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. నూతన అత్యధిక వైద్య సదుపాయాలతో కల్పిస్తున్నామని తెలిపారు. మెదడు వెన్నుముక నరాలు పక్షవాతం ఫిట్స్ తలనొప్పి తిమ్మిర్లు మతిమరుపు సంబంధించిన అన్ని రకాల వ్యాధులను చికిత్స అందించబడుతున్నారు. న్యూరాలజీ లాబ్స్ ఐసీయూ, అన్ని రకాల ల్యాబ్ అన్ని వసతులు గల మల్టీ పారామీటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వైస్ చచైర్మన్ మాయ దశరథ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆదిత్య న్యూరో హాస్పిటల్ యాజమాన్యం కొండేటి అంజిరెడ్డి, తోట లక్ష్మీ నరసింహారెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాలమ్మకు శ్రద్ధాంజలి సమర్పించిన సత్తయ్య

**నార్కట్‌పల్లి, మార్చి 28 ప్రభాతవార్త**



పట్టణకేంద్రంలోని పాత ఎస్స కాలనీకి చెందిన ఆదిమల్ల సాలమ్మ గురు వారం అకాల మరణం చెందారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మరియు స్థానిక నాయకులు.పాల్గొన్నారు.

# అడుగంటిన భూగర్భ జలాలు రైతులకు కన్నీటి గోస



*గుర్రంపోడ్, మార్చి 28, ప్రభాతవార్త:*
గుర్రంపోడ్ మండలం మొత్తం భూగర్భ జలాలు అడుగంటిపోయి కరువు కాటేస్తుంది. రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. చేతికి వచ్చిన వరి పంట కండ్ల ముందు నీరు లేక ఎండిపోవడం చూసి కన్నీటి పర్యంతమవుతున్నారు. దిక్కుతోచని పరిస్థితిలో కొందరు రైతులు వేయిలకు వేలు రూపాయలు అప్పు చేసి బోర్లు వేయడం జరుగుతోంది. అలా బోర్లు వేసినా బోర్లు పడకపోవడం వల్ల అప్పులపాలై పోతున్నారు. మరికొందరు రైతులు వాటర్ అప్పులపాలై పోతున్నారు. మరికొందరు రైతులు వాటర్ ట్యాంకర్లతో ట్రాక్టర్ ద్వారా పొలాలకు నీరు కొట్టడం జరుగుతుంది. ఇలా కూడా రైతు ట్యాంకర్‌కు రూ.500 చొప్పున డబ్బులు చెల్లించి పొలాలు తడుపుతున్నారు. ఎంతో కొంత నుండి పంటను బతికించుకుంటం అనే ఆశతో ఉన్నారు. మార్చి నెలలోనే ఇంత కరువు చూస్తుంటే ముందున్న ఏప్రిల్ మే నెలలో ఇంకా భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగడానికి కూడా నీరు దొరుకుతూ దొరకవ అని ప్రజలు బాధపడుతున్నారు.

# పంటలు ఎండుతున్నా పట్టించుకోని పాలకులు

## రైతులను ఆదుకోక పోతే ఉద్యమిస్తాం

*నార్కట్‌పల్లి, మార్చి 28 ప్రభాతవార్త*
మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు.గురువారం నార్కట్పల్లి మండలం చిన్ననారాయణపురం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఎండిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి గోసను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ గత పదేళ్ళుగా పంటలు సాగు చేస్తున్నా ఎన్నడూ సాగునీరు లేక పంటలు ఎండిపోలేదని, ఈ ఏడాది పంట చేతికందే దశలో నీళ్ళు లేక ఆరుగాలం కష్టపడి పండించిన పంటను పశువులకు మేపుతున్నామని రైతులు వాపోయారని తమ కష్టాలను చెప్పుకుని బాధపడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ఎకరానికి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక్కరోజు కూడా సాగు నీరు రాలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. 2 లక్షల



రుణమాఫీ, ఎకరానికి రూ.15 వేల రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులైనా రుణమాఫీ ఊసేలేదని ఆయన విమర్శించారు.ఆయన వెంట జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు ఉన్నారు.

# శ్రీరామ నవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

*నార్కట్‌పల్లి, మార్చి 28 ప్రభాతవార్త*



మండలంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ రామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని, దాతల సహకారంతో ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు మరియు పుర ప్రముఖులు తీర్మానించారు.గురువారం ఆలయంలో సమావేశమై ఉత్సవాల నిర్వహణపై చర్చించారు.నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించే శ్రీ రామనవమి ఉత్సవాలు అనాదిగా జరుగుతూ వస్తున్నాయి.వివిధ గ్రామాల ప్రజలు కూడా ఉత్సవాలను తిలకించడానికి ఇక్కడికి వస్తారు కావున భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయడం కొరకు దాతల సహకారం తీసుకోవాలని, గ్రామ ప్రజలు కూడా ఆర్థికంగా హార్దికంగా తమ సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.అంతకుముందు ఉత్సవాల ఏర్పాట్లు, ఉత్సవాలు నిర్విఘ్నంగా జరిగేలా దీవించాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నివేదించారు ఆలయ అర్చకులు కారంపూడి కృష్ణమాచార్యులు.కార్యక్రమంలో ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, దోసపాటి ప్రసాద్, ఇడుకుళ్ళ భిక్షమయ్య, పుల్లెంల అచ్చాలు, కొప్పు శ్రవణ్,జెరిపోతుల భరత్,పుల్లెంల లింగయ్య,ఐతరాజు రమేష్,కళావతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం

## కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు

*నార్కట్‌పల్లి, మార్చి 28 ప్రభాతవార్త*
కొడుకు కోసం పండ్లు తీసుకుని వస్తానని చెప్పిన మహిళ తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బి.తుర్కపల్లి గ్రామానికి చెందిన దేవరపల్లి పూజిత భర్త వెంకట్ రెడ్డి వయసు 24 సం॥ తయ 22 నెలల కొడుకును తీసుకుని నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలో ఉంటున్న తన అత్తమామల వద్దకు ఈ నెల



26న వెళ్ళి తన బాబుని అత్తమామల వద్ద వదిలి పండ్లు తీసుకువస్తానని చెప్పి బయటకు వెళ్ళి కనబడకుండా పోయిందని భర్త దేవరపల్లి వెంకట్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళణం

*నార్కట్‌పల్లి, మార్చి 28 ప్రభాతవార్త*
మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1992-97 వరకు ఆరవ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులంతా గురువారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళణం నిర్వహించుకున్నారు.తమకు విద్యను బోధించిన గురువులను ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించుకున్నారు. అలనాటి తమ జ్ఞాపకాలను, ప్రస్తుత తమ జీవితానుభవాలను గురించి ఒకరితో ఒకరు మాట్లాడుకుని ఆనందంగా గడిపారు.కార్యక్రమంలో వడ్డే శ్రీనివాస్ రెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, దండు నరసింహ, బండమీది లింగస్వామి, వడ్డే రాధిక , చిక్కుళ్ళ నాగలక్ష్మి, సలువాది రవి, కుక్కల సైదులు తదితరులు పాల్గొన్నారు.






# పూలమాల వేసి నివాళులర్పించిన దైద రవీందర్



**కేతేపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ముత్తినేని రామచంద్రయ్యజానకి రాములు మాతృమూర్తి ముత్తినేని చంద్రమ్మ దశదినకర్మకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వీరితోపాటు కోట పుల్లయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎస్‌కె జానీ, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ, అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్, చీకటిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు కోట శ్రీను, కాంగ్రెస్ నాయకులు రామగిరి వెంకటేశ్వర్లు, కొండ శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో మీ-సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

*నార్కట్‌పల్లి, మార్చి 28 ప్రభాతవార్త*



అన్ని రెవెన్యూ సేవలు అందించే మీ-సేవా కేంద్రంల లేక గ్రామ ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నా గ్రామానికి ఉన్న మీ-సేవా కేంద్రాన్ని వేరే గ్రామానికి తరలించడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో గ్రామానికి మీ-సేవా కేంద్రాన్ని మంజూరు చేయాలని ఆ గ్రామ మాజీ ఎంపిటిసి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య విజ్ఞప్తి చేశారు.గురువారం ఈ మేరకు స్థానిక తహశిల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు.అక్కెనపల్లి మరియు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు విద్యార్థ్ధలు నిరుద్యోగుల ఇబ్బంది పడుతున్నారని వెంటనే మీ-సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేతేపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:**
కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నెమ్మది బాలమ్మ వృద్దురాలు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి పూల మాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు. దశదినకర్మలకు తక్షణమే వారి కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ ఒకటి, రెండవ వార్డు దళిత కుటుంబాల్లో ఎవరు మరణించిన మాజీ సర్పంచ్ బడుగుల నరేందర్‌యాదవ్ తక్షణమే స్పందించి వారికి ఆర్థిక చేయూతనిచ్చి తక్షణమే స్పందించి సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బడుగుల నరేందర్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంపసాటి కృష్ణయ్య యాదవ్, గుడపూరి బాలరాజు, కోట శ్రీనివాస్, వినయ్ సాగర్, యాదగిరి, గోళ్ళ అనిల్, ఈట మహేష్, గుడపూరి జానీ, నెమ్మది మహేష్, జగదీష్, గుడపూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ హరిచందనం





**నల్లగొండ, మార్చి 28, ప్రభాతవార్త:** యాసంగిలో రైతులు పండించిన దాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 370 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. ఈ యాసంగిలో 5 లక్షల మె.టన్నుల దాన్యం మార్కెట్‌కు వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. గురువారం ఆమె నల్లగొండ సమీసంలోని ఆర్జాలబావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గొల్లగూడెం ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వరి కోతలు పూర్తయిన ప్రాంతాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు, దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహాకులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలన్ని కల్పించామని, ముఖ్యంగా తాగునీరు, ఉండేందుకు నీడతో పాటు ఆశ, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సైతం సిద్ధంగా ఉంచడమై కాకుండా ఇతర సదుపాయాలన్నింటిని కల్పించినట్లు ఆమె వెల్లడించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వేసవిలో తక్కువ నీటితో పండించే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని, ఆరుతడడి పంటలు వేసుకున్నట్లయితే ఎలాంటి నష్టం రాదని, అంతేకాకుండా దిగుబడి సైతం ఎక్కువగా వస్తుందని మంచి లాభాలు పొందవచ్చని సూచించారు. ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పంటలు పండించాలని, ఇజ్రాయిల్ లాంటి ఎడారి దేశంలో 10,15 రకాల పంటలు పండిస్తున్నారని, ఒకే పంట పై ఆధారపడకుండా వివిధ రకాల పంటలు పండించడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిసిఓఆర్. కిరణ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అదికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డిఆర్డిఓ నాగిరెడ్డి, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి శ్రీకాంత్, తహశీల్దారు శ్రీనివాస్‌తో పాటు, ఆర్జాల బావి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జి అనంత రెడ్డి, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉత్కంఠకు తెరదించిన పార్టీలు

## ఖరారైన ప్రధాన పార్టీల అభ్యర్థులు





**భువనగిరి, ప్రభాతవార్త :** అభ్యర్థులు ఖరారు చేయడంలో నెలకొన్న ఉత్కంఠతకు ప్రధాన పార్టీలు ఎట్టకేలకు తెర దించారు. ఇప్పటికే భువనగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్, బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్, సీపీయం అభ్యర్థిగా ఎం.డీ.జహంగీర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలను ఆ పార్టీ అగ్రనేతలు ప్రకటించారు. ఇదిలా ఉండగా ఇప్పటికే సీపీయం, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికల ప్రచారాన్ని సైతం ప్రారంభించారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నుంచి అభ్యర్థిని ప్రకటించడానికి ఇప్పటి వరకు నాంచుడి ధోరణి అవలంభించిన కాంగ్రెస్ ఎట్టకేలకు గురువారం రాత్రి పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అధికారికంగా ప్రకటించారు. గత మూడు పర్యాయాలుగా భువనగిరి లోక్‌సభ స్థానానికి ఎన్నికలు జరగగా కోమటిరెడ్డి కుటుంబం నుంచి తొలిసారిగా 2009లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పోటీ చేసి సీపీయం అభ్యర్థి నోముల నర్సింహాపై గెలుపొందారు. 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై రాజగోపాల్‌రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బూర నర్సయ్యగౌడ్‌పై పోటీ చేసి గెలుపొందారు. ఈ నియోజకవర్గానికి నాలుగవ సారి ఎన్నికలు నిర్వహిస్తుండగా కోమటిరెడ్డి కుటుంబం కాకుండా వేరే వ్యక్తి పోటీ చేస్తుండడం గమనార్హం. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిగా ప్రకటించిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలానికి చెందిన వారు. ఆయన పీసీసీ ఉపాధ్యక్షుడిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడుగా ఉండంతో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు లభించినట్లు ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లమా పూర్తి చేసి 2005లో యూత్ కాంగ్రెస్ రాజకీయాలతో రాజకీయ అరంగ్రేటం చేశారు. 2005 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ర్పభుత్వ కార్యదర్శిగా, 2007లో అధికారంలోకి వచ్చిన యూపీఏ ప్రభుత్వంలో రాహుల్ కోటరిలో కీలకంగా వ్యవహరించారు. కిరణ్‌కుమార్‌రెడ్డి తమిళనాడు, లక్షదీప్, కేరళ, అండమాన్ నికోబార్ దీవులకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా వ్యవహరించారు. పార్టీ విదేయుడుగా ఉంటూ అంచెలంచెలుగుగా ఎదుగుతూ వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డికి భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోటీ చేసే అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల పట్ల నూతనుత్తేజం నింపినట్లు అయ్యింది

# వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

## ముఖ్యఅతిథిగా కలెక్టర్ హరిచందన



**నల్లగొండ, మార్చి 28, ప్రభాతవార్త:** లోక సభ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటు హక్కు ఉన్న వయో వృద్ధులందరూ హోమ్ ఓటింగ్ విదానాన్ని ఉపయోగించుకోవాలని, తక్కిన వారు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా వయో వృద్ధుల ఓటు హక్కు వినియోగంపై ఏర్పాటు చేసిన అవగతాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు నిండిన వారికి హోం ఓటింగ్ సౌకర్యం కల్పించిందని, లోక్ సభ ఎన్నికలలో దానిని 85 సంవత్సరాలు పైబడిన ఓటర్లుందరు హోం ఓటింగ్ సౌకర్యం వినియోగించుకోవాలని, తక్కిన వయవృద్ధులందరూ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని అన్నారు. ఇందకుగాను పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ప్రత్యేకించి సహాయకులతో పాటు, వీల్ చైర్, వైద్య సహాయం అవసరమైతే అందజేస్తామని స్పష్టం చేశారు. వృద్ధుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద వేచి ఉండేందుకు గదులతో పాటు, టెంట్, ప్రాథమిక చికిత్స అవసరమైన మందుల వంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తామని అందువల్ల ఓటు హక్కు కలిగిన వయవృద్ధులైన ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అదికారి, జడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అదికారి డి. సక్కుబాయి, వయోవృద్ధుల అసోసియేషన్ జిల్లా అద్యక్షుడు సముద్రాల మల్లికార్జున, సెక్రటరీ గొర్రె సుదర్శన్ రెడ్డి, మునగాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



**మోత్కూర్ ప్రభాతవార్త:** తప్పుడు తూ కాలతో రైతులను మోసం చేసే వారిని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని వరి ధాన్యాన్ని నేరుగు మార్కెట్‌లోకి తీసుకొచ్చి వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రైతులకు సూచంచారు. గురువారం మోత్కూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండాగోని రామచంద్ర గౌడ్, ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మోసపూరితమైన కాంట్రాలతో రైతులను మోసం చేసిన గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను మోసం చేసిన దళారులను సహించేది లేదని, వారిపై కఠిన చర్య తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు వరి ధాన్యాన్ని నమ్ముకుంటే రైతులకు గిట్టుబాటు ధర వస్తుందని ఆయన సూచించారు. మోత్కూర్ మండలంలో ఐదు ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలుకు కొనుగోలు సంటలు ఏర్పాటు చేస్తున్నామని, మోత్కూర్ మార్కెట్ కార్యాలయంలో కూడా రైతులు నేరుగా వరి ధాన్యాన్ని అమ్ముకోవచ్చని ఆయన తెలిపారు. తూనికల విజిలెన్స్ వారు ప్రతివారం వేబిజికాంతాల తూకాలను సరిగా పనిచేస్తున్నాయా లేదా అని పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని మోత్కూర్ మార్కెట్ సెక్రటరీకి కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతు ప్రభుత్వామని, రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్ రెడ్డికి అధిష్టానం టికెట్ ఇచ్చినందున కార్యకర్తలు అందరూ సమిష్టిగా చామల కిరణ్‌కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మీనరసింహ రెడ్డి, అవిశెట్టి ఆవిలిమల్లు, పన్నాల శ్రీనివాసరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్, పేలపూడి చౌదరి, మందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు

**పెన్‌పహాడ్, 28 మార్చి, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలలో నీటి ఎద్దడి సమస్య ఉన్న ప్రాంతాలలో గ్రామాల ప్రత్యేక అధికారులు నీటి ఎద్దడి సమస్య నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు అన్నారు.గురువారం మండల పరిధిలోని ధూపహాడ్,దుబ్బగూడెంలో మంచినీటి సమస్యను తెలుసుకున్నారు.మిషన్ భగీరథ నీటి సరఫరాలో జాప్యం లేకుండా చూడాలని, అన్ని ప్రాంతాలకు అందేలా తగిన ఏర్పాట్లు చేసి ప్రజలకు తాగునీరు అందించాలని సూచించారు.ఈ ప్రాంతంలో వన నర్సరీ వేదిక ఉన్నందున స్కీం బోరు వాటర్ సరిపోని కారణంగా స్థానిక ప్రజలకు మంచినీరు అందడం లేదని గుర్తించి మంచినీటి సమస్య లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి తహసీల్దార్ లాలు,మిషన్ భగీరథ ఏఈఈ శ్రీనివాస్,డిపిఆర్ఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు విజయ్‌కుమార్,రమేష్ నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**మిర్యాలగూడ,మార్చి 28 ప్రభాతవార్త :** మిల్లర్లు కస్టం మిల్లింగ్ రైస్(సిఎంఆర్) 2023-24 వానాకాలం లక్ష్యాలను ఏప్రిల్ చివరి నాటికి నూరుశాతం పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి దాసరి హరిచందన అన్నారు. గురువారం స్థానిక అర్డీఓ కార్యాలయంలో రైస్‌మిల్లర్స్‌తో నిర్వహించిన సమావేశంలో అమె మాట్లాడుతూ గత వానకాలపు లక్ష్యాలలో సిఎంఆర్ ద్వారా ప్రతి రోజు 4000 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా అందులో 50శాతం మాత్రమే ఇచ్చారని, మిగిలిన లక్ష్యాలను తక్షణమే పూర్తి చేయాలన్నారు. నిర్ధేశిత లక్ష్యాలలో ఇంకా 1,86,000 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉందని, మిల్లర్లు సాధ్యమైనంత త్వరలో లక్ష్యాలను పూర్తి చేస్తే, ప్రస్తుత సీజన్‌లో బియ్యం నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులను ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. పలు కారణాలతో తరచూ ధాన్యం ధరలు తగ్గించడం, సన్నధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. పౌరసరఫరాల నాయబ్ తహశీల్దార్లు మిల్లులను సందర్శించి, సిఎంఆర్ లక్ష్యాలను, ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. అంతకు ముందు పట్టణ సమీపంలోని పద్మశ్రీ రైస్ మిల్లును సందర్శించి సిఎంఆర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అనదపు కలెక్టర్(రెవిన్యూ) జె.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ నాగేశ్వర్‌రావు, అర్డీఓ శ్రీనివాస్‌రావు, తహశీల్దార్ హరిబాబు, మిర్యాలగూడ ఎడిఏ పోరెడ్డి నాగమణి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, నల్లగొండ అధ్యక్షులు నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, సివిల్‌సప్లయ్ డిటి జావిద్, అర్ఐ సురేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# లోక సభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడానికి అందరి సహకారం ఉండాలి

## మూడు జిల్లాల అధికారులు సమన్వయంతో పని చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**ప్రభాతవార్త సూర్యాపేట:** లోక్ సభ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడానికి తమ పూర్తి సహాకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. గురువారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లిలో ఉన్న ఇండియన్ సిమెంట్స్ సమావేశ మందిరంలో అంతర్రాష్ట్ర సరిహద్దు సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో పల్నాడు జిల్లా అధికారులు తమ పూర్తి సహాకారాన్ని అందించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా లోక్సభ ఎన్నికలకు సూర్యాపేట జిల్లా అధికారులు కూడా తమ సహకారాన్ని అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ కలెక్టర్ దాసరి హరిచందన, పల్నాడు కలెక్టర్ శివ, నల్గొండ ఎస్పీ చందనం దీప్తి, అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా ప్రచారంపై నిఘా పెంచాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, వార్తలపై గట్టి నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ నందు సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలనలో తీసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారు. తదుపరి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ అప్పారావు, డిపిఆర్ఓ రమేష్‌కుమార్, డిఈ మల్లేశం, ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, సోషల్ మీడియా ట్రాకింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఏప్రిల్ 1 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

## రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు : జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్









**ప్రభాతవార్త సూర్యాపేట:** యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి ప్రరకియ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా నిర్ధిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. యాసంగిలో వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో గురువారం ఆయా శాఖల అధికారులు, పీఏసీఎస్ చైర్మన్లు, సీఈఓలు, ఐకేపీ అధికారులు, సీసీలు, మెప్మా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుగా ఏప్రిల్ 01వ తేదీ నుండి ప్రతి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఆదేశించారు. రైతులు దళారులకు ధాన్యం కట్టబెట్టి మోసపోకుండా, ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, డిఎస్ఓ మోహన్‌బాబు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిసిఓ పద్మ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, ఆర్డిఓలు సూర్యనారాయణ, వేణు మధవ్, డిఎంఓ శర్మ, ఆర్టిఓ సురేష్‌రెడ్డి, డిఎస్ఓ డీఎంసిఎస్ రాములు,తహసిల్దార్లు, ఐకేపీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాష్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం ప్రకాష్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన కనకదుర్గా మహంకాళి మహాలక్ష్మి మహా సరస్వతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్దార్థ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎంసి చైర్మన్ చిట్టిబాబునాయక్, వార్డు ఇంచార్జి ఐల వెంకన్నగౌడ్, శేఖర్, పాండు, కోల నాగరాజు, సత్యంయాదవ్, అంజనేయులు, పులినాయక్, దేశిరామ్‌నాయక్, వార్డు యువకులు, మహిళలు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పెంచాలి

### రీజనల్ జాయింట్ డైరెక్టర్ యాదగిరి

మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త



ప్రధానమంత్రి ఉచ్చత్ సర్వశిక్ష అభియాన్ పథకం కింద ప్రత్యేక నిధులు పొందిన కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రాధాన్యత పెంచేలా విద్యార్థుల నమోదును పెంచాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.యాదగిరి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాలను అయన సందర్శించి మాట్లాడారు. పథకం కింద రూ.5కోట్ల నిధులతో అధునాతన సౌకర్యాలతో కళాశాల కొత్త భవనం నిర్మించనునసట్లు పేర్కొన్నారు. అనంతరం డైరెక్టర్ యాదగిరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బిక్షమయ్య, నోడల్ అఫీసర్ రామిరెడ్డి, ఎన్‌సిసి కో-అర్డినేటర్ నర్సింగ్ కోటయ్య, బోధన సిబ్బంది తదిరతులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 28 ప్రభాతవార్త

పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థుల కోసం 2012నుండి అనేక పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్న అంబేద్కర్ ఆశయసాధన కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బి.సైదానాయక్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో అంబేద్కర్ ఆశయసాధన కేంద్రం ఆధ్వర్యంలో పాలిటెక్నిక్, టిఎస్ ఆర్టీసి ప్రవేశానికి అందిస్తున్న ఉచిత శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాతంగి ప్రభాకర్‌రావు, నందిపాటి సైదులు, కస్తాల సునీల్‌కుమార్, దేవుడు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, శేషగిరి, ప్రసాద్, దీనారాణి, శేఖర్, నాగేశ్వరరావు, శ్రీకాంత్, మున్నీబేగం, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 30న బహిరంగ వేలం

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినర్సింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఈనెల 30న కొబ్బరికాయలు,పూజా సామాగ్రి, పూలు, పండ్లు, స్వామివారికి భక్తులు సమర్పించు వస్త్రాలు సేకరించు హక్కు, కొబ్బరిచిప్పలు సేకరించుకునే హక్కునకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలంలో పాల్గొనేవారు డిపాజిట్ కింద రూ.3 వేలు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని తెలిపారు.




## దేశ భవిష్యత్ యువత చేతుల్లో, సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని జడ్పిసిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మీనా ఇంజనీరింగ్ కళాశాలలో ఓటర్ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ యువత తమ ఓటుహక్కు వినియోగించుకోవడంతో పాటు తల్లిదండ్రులు బంధుమిత్రులకు ఓటు ప్రాధాన్యత వివరించి ఓటు నమోదు చేసేలా చైతన్య పర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎల్పీఓ రాఘవరావు, మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్యయాదవ్, అంబటి శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మీనా ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, డివిజనల్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక సేవలతో భగవంతుని కృపను పొందవచ్చు

త్రిపురారం,28మార్చి,ప్రభాతవార్త:



ప్రజలు యాంత్రికమైన తమ దైనందిన కార్యక్రమాలను చేసుకోవడంతోపాటు తరచూ ఆధ్మాత్మిక కార్యక్రమాలలో పాల్గొని మానసిక ఉల్లాసంతోపాటు భగవంతుని కృపకు పాత్రులు కావచ్చని సంకీర్తన రాష్ట్ర కార్యదర్శి సుధారాణి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో నియోజకవర్గ స్థాయి 3 రోజుల సంకీర్తన భజన కార్యక్రమాన్ని ఆమెప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రిపురారం,అడవిదేవులపల్లి,హాలియా మండలాలకు చెందిన 24 సంకీర్తన భజన బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని, అందులో భాగంగానే భజన సంకీర్తన కార్యక్రమ ప్రారంభం రోజున 8 భజన బృందాలు పాల్గొన్నాయన్నారు. ఈ కార్యక్రమాన్ని దాతలు,ఔత్సాహికులు సహకరించి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,ఎంపిపి అనుముల పాండమ్మ శ్రీనివాస్‌రెడ్డి, మాజి ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మార్తి భరత్‌రెడ్డి ,కర సేవకులు కర్రా జానకిరామిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు,పుర ప్రముఖులు,భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గంగాభవాని ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

త్రిపురారం,28మార్చి,ప్రభాతవార్త:

మండలంలోని రాజేంద్ర నగర్,అల్వాల్‌పాడు గ్రామాలలో యాదవుల ఆరాధ్య దైవం గంగాభవాని అమ్మవారి నూతన దేవాలయ విగ్రహప్రతిష్టాన మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 29 నుండి ఎప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి యాదవ సంఘం సభ్యులు తెలిపారు. గురువారం స్థానికంగా ఆలయ నిర్మాణ దాత,అల్వాల్‌పాడ్ తాజా మాజి సర్పంచ్ చెవుల రామయ్య యాదవ్,జానకి దంపతుల,సోదరుల సహకారంతో నిర్మించిన ఈ ఆలయంలో పోతురాజు విమాన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం బ్రహ్మ వేదశ్రీ కొంకపాక రాధా కృష్ణమూర్తి పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మద్య కార్యక్రమం ప్రారంభం శుక్రవారం గణపతి పూజ,పుణ్యాహవచనం,రక్షా బంధనం,దీక్షాధారణ,వాస్తు ,క్షేత్రపాలక నవగ్రహ,చతుషష్టిచ ప్రధాన హోమాలు,తదితర పూజా కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ



నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్ధిక సహాయం

మఠంపల్లి మార్చి 28 ప్రభాతవార్త

మఠంపల్లి మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందిపాటి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో అతని ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపుదాసు మహేష్‌గౌడ్ అతన్ని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట కరెన్న వెంకటేశ్వర్లు, నందిపాటి చంద్రయ్య, కస్తాల గోపయ్య, వల్లపుదాసు జోషు, ఎర్రమళ్ల కాశి తదితరులు పాల్గొన్నారు.



# అదుపుతప్పి లారీ బోల్తా

## ..ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో ఏర్పడిన విద్యుత్ అంతరాయం

**నూతనకల్,28మార్చి,ప్రభాతవార్త:**

అదుపుతప్పి లారీ బోల్తా పడి పక్కనే గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడిన సంఘటన గురువారం మండల పరిధిలోని ఎర్రపహాడ్‌నందు గల జాతీయ రహదారి 365పై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రమట్టి లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా పడటంతో పక్కనే ఉన్న విద్యుత్



స్తంభాన్ని తగిలింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం అయ్యి రెండు గంటలపాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. కాగా లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయని, ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదని ఎస్ఐ జూకూరు సైదులు తెలిపారు.

# డబుల్ బెడ్రూం ఇండ్లలోకి గృహప్రవేశం చేసిన లబ్దిదారులు

**పెన్‌పహాడ్,28మార్చి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో గత 9 సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం 125 ఇండ్లకు శంకుస్థాపన చేసి, ఇండ్లను పూర్తి చేసి ఏండ్లు గడుస్తున్నప్పటికీ, సంబందిత కాంట్రాక్టర్ మౌనిక వసతులు కల్పించి నిర్మాణం పూర్తి చేయడంలో అలసత్వం వహించడంతో అట్టి గృహ సముదాయాలలో కొందరు ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ గృహాలను ధ్వసం చేస్తూ చిందర వందర చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సదరు కాంట్రాక్టర్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయకపోవడం గమనార్హం. కాగా గత అసెంబ్లీ ఎన్నికల ముందు మాజి విద్యుత్ విద్యుశాఖ మంత్రి, స్థానిక శాసన సభ్యులు సహకారంతో అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి ఇండ్లను లాటరీ పద్దతిలో అలాట్ చేయగా, ఇంతవరకు లబ్దిదారులు గృహాల్లోకి వెళ్లడానికి సుముఖత చూపపోకపోవడానికి మౌలిక వసతులు లేని కారణమే అయినప్పటికీ లబ్దిదారులు కిరాయి ఇండ్లలో ఉండలేక ,గృహ ప్రవేశానికి సమయం ఆసన్నకాక ఎదురు చూసి గురువారం లాటరీ ద్వారా ఎంపిక చేసిన 20మంది లబ్దిదారులు డబుల్ బెడ్రూం ఇండ్లలోకి గృహప్రవేశం చేశారు. వీరితోపాటు మరికొందరు అర్హులు కూడా గృహ ప్రవేశాలు చేసినట్లు సమాచారం. ఎన్నికల కోడ్ ఉన్నందున కొద్దిరోజులు ఆగాలని రెవెన్యూ అధికారులు సూచించినప్పటికీ ఎన్నికల తరువాత ఎన్నికల వస్తూ తమకు



ఇల్లులేక ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైన తమ ఇబ్బందిని గుర్తించి గృహప్రవేశాలు చేసినవారిని ఆపవద్దని అధికారులను వేడుకున్నారు. దీంతో అర్హులైన లబ్దిదారులు గృహప్రవేశాలు పూర్తి చేశారు. మిగతావారు కూడా విడతదలవారిగా గృహప్రవేశాలు చేస్తామని తెలిపారు. 125 ఇండ్లకకుగాను 100 ఇండ్లను లబ్దిదారులకు కేటాయించి, మిగిలిన ఇండ్లను అర్హత కలిగిన వారు ఉన్నప్పటికీ కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని అర్హులైన లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పారిశుధ్య నివారణకు చర్యలు

**పెన్‌పహాడ్,28మార్చి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో నెలకొన్న పారిశుధ్య నివారణకు పంచాయతీ కార్యదర్శి విజయకుమార్ ఆధ్వర్యంలో గురువారం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పారిశుధ్య లోపం గ్రామంలో ఎక్కడ ఎక్కడ ఉందో గుర్తించి శానిటేషన్‌లో భాగంగా బ్లీచింగ్ చల్లి పారిశుధ్యలోపం చర్యలు తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నివారణకు గ్రామంలోని ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గుగ్గిళ్ల ఏడుకొండలు, గుగ్గిళ్ల రవి, నన్నెపంగా కిరణ్, సత్య నారాయణ, రాణమ్మ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రారెడ్డికి నివాళులర్పించిన జెడ్పీటిసి

**పెన్‌పహాడ్,28మార్చి,ప్రభాతవార్త:**

నారాయణ రామచంద్రారెడ్డి మృతి కుటుంబానికి తీరని లోటని జెడ్పీటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని పొట్లపాడు గ్రామానికి చెందిన నారాయణ రామచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం ఆయన పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పారాలీగల్ వాలంటీర్‌గా ఆయన చేసిన సేవలను కొనియాడారు. నివాళులర్పించినవారిలో ఎంపిటిసి జూలకంటి వెంకట్‌రెడ్డి, సిఆర్‌పిఎఫ్ జిల్లాకన్వీనర్ జంపాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, సిఆర్‌పిఎఫ్ జిల్లా కమిటి సభ్యులు గుద్దేటి వెంకన్న, మండల కన్వీనర్ వరకాల అంజయ్య, సీనియర్ సిటిజన్ మండల ఉపాధ్యక్షులు గజ్జెల ధర్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, మోహన్‌రావు, మామిడి మైసయ్య, ఒగ్గు సోమన్న, నాయకులు సుధీర్‌రెడ్డి, సత్యనారాయణ, జగన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



# ఎంబిబిఎస్‌లో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైన అమూల్యకు ఘన సన్మానం

## -అమూల్య తల్లిదండ్రులకు పలువురి అభినందనలు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రాన్ని చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ చాట్లపల్లి సిద్దు సునీత కుమార్తె అయినా చాట్లపల్లి అమూల్య ఎంబిబిఎస్‌లో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణురాలు అయిన సందర్భంగా గురువారం పలువురు ఆమెను తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందిస్తూ ఘనంగా సత్కరించి సీట్ల పంపిణీ చేశారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ భాగ్యలక్ష్మి దంపతులు శాలువాతో సత్కరించి అభినందించారు. నాలుగు సంవత్సరాల క్రితం ఎంబీబీఎస్ ఎంట్రన్స్‌లో 600 అత్యుత్తమ ర్యాంకు వచ్చిన సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అమూల్యకు నగదు పురస్కారం అందజేసి శాలువాతో సత్కరించి అభినందించిన విషయాన్ని నమిల మహేందర్ గౌడ్ గుర్తు చేసి సంతోషపడ్డారు. రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాపారుల తరపున అమూల్యను తల్లిదండ్రులను సత్కరించారు. తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డిని అమూల్య కలిసి మిఠాయి అందజేసి మరోసారి ఆశీర్వాదం పొందారు. పలువురు ఈ సందర్భంగా చేనేత శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం గౌరవాధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, కార్యదర్శి భూపతి శ్రీనివాస్, కోశాధికారి కనకుంట్ల శేఖర్, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, సంయుక్త కార్యదర్శి చిన్నం బాలరాజు, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బీరు శ్రీనివాసులు, వ్యాపారి ఇమ్మడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

**మోతే, పెన్‌పహాడ్, సూర్యపేట, ఆత్మకూర్,**

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి మార్చి 28 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చె న్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 30న నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**మఠంపల్లి మార్చి 28 ప్రభాతవార్త**

ఈనెల 30న జరగనున్న నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని విజయవంతం చేయాలని మట్టపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంశెట్టి అప్పారావు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాదఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి దేవాలయం వద్ద నెలకొని ఉ న్న గ్రామంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నా యకుల సమావేశం ఏర్పాటు చేయడం సంతోషదాయకమని మట్టపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు సమావేశాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

# భగత్ స్ఫూర్తితో పోరాడాలి

**నూతనకల్,28మార్చి,ప్రభాతవార్త:**



భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు పిడమర్తి భరత్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ భగత్ సింగ్ 93వ వర్థంతి సందర్భంగా ఈ నెల 29న ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూరు గ్రామంలో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లు బ్రిటిష్ సామ్రా జ్య వాదా నికి వ్యతిరేకంగా భారత దేశ స్వాతంత్ర్యం కోసం విలువైన ప్రాణాలను అంకితమిచ్చారన్నారు.

# బాధలోనూ పరీక్ష రాసిన బాలిక

**పెన్‌పహాడ్,28మార్చి,ప్రభాతవార్త:**

కన్నతండ్రి మృతి చెందిన బాధలో కూడా బాలిక పదవ తరగతి పరీక్ష వ్రాసిన సంఘటన మండల పరిధిలోని పొట్ల పహాడ్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎల్లంల మల్లయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. పదవ తరగతి చదువుతున్న ఆయన కుమార్తె నవ్య తండ్రి మృతి చెందిన బాధలో కూడా బాధను దిగమింగుకొని అన్నా బ్రిడ్జి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన పరీక్ష కేంద్రంలో సామాన్యశాస్త్రం పరీక్షను రాసింది. ఇంత బాధలో ఉండి పరీక్ష వ్రాసిన బాలికను ఎంఈవో రవితోపాటు పలువురు అభినందించారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

## -బండెల సుభాష్

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపాలిటీలో, మండల కేంద్రంలో అక్రమ ఇసుక రవాణా ఆపాలని భూగర్భ జలాలు కాపాడాలని బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బండెల సుభాష్ అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పాలనలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో నాటి నుంచి నేటి వరకు ఆలేరు నియోజకవర్గాన్ని ఏలిన ఎమ్మెల్యేలు, మంత్రులు ఆలేరు ప్రాంతానికి సాగునీరు తెచ్చిన పాపాన పోలేదని గత ప్రభుత్వాలు కాసుల కక్కుతికి ఆలేరు పెద్ద వాగు నుండి హైదరాబాద్ నగరానికి ఇసుకను తరలించి ఎడారిగా మార్చారని, దీనితో ఆలేరు ప్రాంతంలో వ్యవసాయం దుర్భిక్షంగా మారి ఉపాధి లేక రైతులు కూలీలుగా వలస వెళ్లి దిక్కుతోచక ఆర్థిక ఇబ్బంది పరిస్థితుల కొందరు కుటుంబ పోషణ బరువై భూములను అమ్ముకొని తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గత నాలుగు ఐదు సంవత్సరాల క్రితం వర్షాలు విస్తారంగా కురవడం వలన వాగు ఉధృతంగా ప్రవహించి దిబ్బలు కూలీ ఇసుకమేట ఏర్పడి భూగర్భ జలాలు పెరిగాయని, రైతులకు సాగునీరు తాగునీరుకు కాస్త ఊరట నిచ్చిన కొందరు అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా ఆలేరులో ఏర్పడిన ఇసుకను ఎత్తేచ్చగా రాత్రనక పగలనక ఇష్టానుసారంగా అక్రమంగా తోడుతూ భూగర్భ జలాలు



అడుగంటేలా చేస్తున్నారని, అక్రమ ఇసుక రవాణా చేసే వారికి కొందరు ప్రభుత్వ అధికారులు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తూ, కొందరు రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ ఇసుక రవాణాదారులు మూడు పువ్వులు ఆరు కాయలుగా వాగునులూటీ చేస్తున్నరని అన్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాపై గతంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన గాని పట్టించుకోలేదని వాపోయారు. ఇకనైనా అక్రమ ఇసుక రవాణాను నియంత్రించకపోతే స్థానిక రైతులతో జిల్లా కిసాన్ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తూ ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు నంద గంగేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు, ప్రధాన కార్యదర్శులు కళ్లెం రాజు, వడ్డేమాన్ నరేందర్, మునిగంటి సదానందం, చింతకింది భాస్కర్ పాల్గొన్నారు.

# ఐదు గ్రామాలను దత్తత తీసుకొని సందర్శించిన ఆర్‌బిబిఆర్ఆర్ కళాశాల

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఆర్‌బివిఆర్ఆర్ మహిళా డిగ్రీ కళాశాల నారాయణ గూడ విద్యార్థులు బీబీఏ, బీబీఏ జనరల్, బీఎస్సి, ఎఫ్ఎస్‌జెడ్, ఎంఎల్‌టి కళాశాల విద్యార్థినీలు గురువారం తుర్కపల్లి మండలం పెద్ద తండా, వీరారెడ్డిపల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత భారత్ అభియాన్ యుబిఏ ఫెలోషిప్ కార్యక్రమం కింద ఐదు గ్రామాలను పెద్ద తండా, వల్లెపహాడ్, రుస్తాపురం, కొండాపురం, వీరారెడ్డిపల్లి గ్రామాలను ఎంచుకున్నారు. ఆర్‌బివిఆర్ఆర్ ఉమెన్స్ కాలేజ్ నారాయణగూడ వారు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంలో బీబీఏ విద్యార్థులు అంగన్వాడీ బెనిఫిషర్స్ గురించి అక్కడి ప్రాముఖ్యత, సౌకర్యాల గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఎఫ్‌బిజెడ్‌సి విద్యార్థులు వేసవికాలంలో తీసుకోవాలసిన ఆహార నియమాలను, నీటి ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఎమ్మెల్టి విద్యార్థులు పర్సనల్ ఐజెన్స్ తల్లి బిడ్డ పోషక ఆహార పద్ధతులను గురించి తెలుసుకున్నారు. కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న యూపీఏ ప్రాజెక్ట్ రూరల్ ఎంటర్ ఫెనరల్ షిప్‌లో భాగంగా అంగన్వాడీ వివిధ మహిళ సెల్ఫ్ ఎంప్లాయ్ వారికి అగ్రికల్చర్ ట్రైనింగ్ ఎన్ఐఆర్‌డి ద్వారా ఇప్పించడం




జరిగింది. ప్రాజెక్టు ఇంటలెక్చువాలిటీ టెక్నాలజీ డెవలప్మెంట్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూపీఏ కోఆర్డినేటర్ డాక్టర్ రూన్సీ లక్ష్మీబాయి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసూన రేవాక, డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ, మైక్రో బయాలజీ అనిలాజ, బూసి రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మురిగిపోయినట్లే

**-ఖాళీ కుండలతో అభివృద్ధి చేయలేమన్న**

**కాంగ్రెస్‌కు ఓటేస్తే మరోసారి మోసపోయినట్లే**

**-మీడియా సమావేశంలో భువనగిరి బీజేపీ ఎంపీ**

**అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విమర్శ**

రాజాపేట ప్రభాతవార్త:

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఖాళీ కుండలతో అభివృద్ధి చేయలేమన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరోసారి ప్రజలు మోసపోవద్దని, బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మురికిపోయినట్లేనని, గత మోడీ ప్రభుత్వ హయాంలో భువనగిరి పార్లమెంటుకు ఎంపీగా ఉండి రూ.9వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన బీజేపీ పార్టీకి ఓటేసి తనను గెలిపించాలని, మూడోసారి ముచ్చటగా మోదీని ప్రధానిని చేసుకునే అదృష్ట కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఓటర్లు తమ వంతు బాధ్యత నెరవేర్చి భాగస్వామ్యం కావాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కోరారు. గురువారం రాజాపేటలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన తర్వాత మొదటిసారిగా రాజాపేటలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు భువనగిరి అభివృద్ధికి జరిగే ఎన్నికలని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి భువనగిరి ఎంపీగా బీజేపీ అభ్యర్థినైనా తనను గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని గెలుపు అందుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఎంటిలేని గ్యారెంటీలను అమలు చేయకపోగా వందరోజుల సమయం పూర్తి అయిన తర్వాత ఖాళీ కుండలు ఉండగా అభివృద్ధి సాధ్యం కాదని చేతులెత్తేయడం న్యాయం కాదన్నారు. రెండోసారి కాంగ్రెస్ మాటలకు



ప్రజలు మోసపోయే పరిస్థితిలో లేరని, కష్టాలు కొని తెచ్చుకోరని చెప్పారు. తాను ప్యారాచూట్ నాయకుని కాదని, మిగతా పార్టీల నాయకులనిద్దేశించి ఆయన మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బీజేపీకి ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి శ్రీనివాసులు, మేకల రమేష్, నరేష్, దిద్ది సత్యనారాయణ, బూరుగు శేఖర్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాసులు, గణేష్ నాయక్, రంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చింతల కోటయ్య కూతురు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, తల్లి దశ దిన కర్మ సంతాప కార్యక్రమంలో బూర నర్సయ్య గౌడ్ పాల్గొని నివాళులు అర్పించారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో 50 సంవత్సరాలు పైబడిన వారికి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం రెడ్ క్రాస్ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఇన్నర్ వీల్ సభ్యులు డాక్టర్ జయశ్రీ, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ బాలాజీ, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ ఉపసర్పంచ్ సిద్దారెడ్డి, వెన్నకూచి సందీప్ శర్మ, రెడ్ క్రాస్ సభ్యులు లావణ్య, వివేక్, ఏఎన్ఎం భాగ్య, డి.స్వరూప, ఆశా వర్కర్లు వనజ, మల్లేష్, కారోబార్ స్వామి గౌడ్, బాలయ్య, వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాదగిరీశుని సేవలో ఐజీపీ రమేష్‌రెడ్డి


యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని తెలంగాణ ఐజీపీ రమేష్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి, ఆలయ కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు స్వామివారి ప్రసాదము అందజేశారు.

# చమల కిరణ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన శిఖ అరవింద్ గౌడ్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని ప్రకటించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవకి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ ఎబీసీ మండల చైర్మన్ శిఖ అరవింద్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పదవీ బాధ్యతలు చేపట్టిన బార్ అసోసియేషన్ పాలకవర్గం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 28 ప్రభాతవార్త

మార్చి 21న ఎన్నికలలో భాగంగా ఏకగ్రీవంగా ఎన్నికకాబడిన హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం కోర్టు ప్రాంగణంలో పదవీ ప్రమా ణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు సమావేశమైన న్యాయవాదులు ప్రొటెం స్పీకర్‌గా సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన నూతన కార్యవర్గం చేత అధ్ యక్షులుగా సాముల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య, సంయుక్త కార్యదర్శులుగా భూక్ య నాగేష్ రాదోడ్, కానూరు ప్రదీప్తి, గ్రంధాలయ కార్యదర్శిగా చిత్రం విశ్వనాధ్, క్రీడల, సాంస్కృతిక కార్యదర్శిగా గుగులోతు వెంకటేష్‌నాయక్, కార్యవర్గసభ్య లుగా ఉదారి యాదగిరి, కమతం నాగార్జున, షేక్ సైదాహుస్సే న్, నాగేందర్‌నాయక్, గొట్టె ప్రశాంత్, తండు హరికృష్ణ, రామినేని వెంకటేష్‌ల చేత పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. అంతకుముందు ముఖ్య ఎన్నికల అధికారి మంత్రిప్రగడ సుందర రాఘవరావు, సహాయ ఎన్నికల అధికారి వట్టికూటి అంజయ్యలు ఎన్నిక కాబడిన కార ్యవర్గానికి ఎన్నిక ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు,ఎన్నిక బార్ అసోసియేషన్ కార్యవర్గంను గజమాల, శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి



శుభాకాంక్షలు తెలిపారు. వేద బ్రాహ్మణులు నూతన కార్యవర్గానికి వేద మంత్రోచ్ఛరణలతో ఆశీర్వచనం చేశారు. అనంతరం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మారుతీరావును నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గానికి న్యాయమూర్తి శుభాకాంక్షలు తెలిపారు. కేసుల సత్వర పరిష్కారానికి నూతన కార్యవర్గం సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్, పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అవగాహన అవసరం

**- విద్యార్థులు గ్రామీణ ప్రజలను చైతన్యపరచాలి**

**- ఐటి సెల్ సిఐ లక్ష్మినారాయణ, ఎస్ఐ జి.ముత్తయ్య**

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 28 ప్రభాతవార్త

సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకొని మోసాలకు లోనుకాకుండా జాగ్రత్తలు వహించాలని ఐటి సెల్ సిఐ లక్ష్మినారాయణ, ఎస్ఐ జి.ముత్తయ ్యలు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నతపాఠశాలలో సైబర్ మోసాలు, పోలీస్ 1930, 100 సేవలపై విద్యార్థులకు అవగాహన కార్క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక అభివృద్ధిలో భాగంగా సెల్‌ఫోన్ల వాడకం పెరిగిన తర్వాత బ్యాంక్ ఖాతాల నగదు ఆన్‌లైన్‌ద్వారా తస్కరించడం వంటి ఎన్నో నేరాలు పెరిగాయన్నారు. అమాయకుల బ్యాంక్ ఖాతాల నగదు మాయం చేస్తున్నారన్నారు. ఫోన్‌కాల్ ద్వారాగానీ, మెసేజ్ ద్వా రా గానీ బ్యాంక్ ఖాతా సంబంధించి ఓటిపి అడిగితే ఎవరికీ చెప్పకూడదని, ఏ బ్యాంక్ సిబ్బంది ఓటిపిలు అడగరని, బ్యాంక్ ఖాతాల సమస ్యలు, బ్యాంక్ లావా దేవీల సేవలు బ్యాంక్‌కు వెళ్లి మాత్రమే పరిష్కరించుకోవాలన్నారు. ఏదైనా ఆన్‌లైన్



మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడంలేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించడం చేయాలన్నారు. విద్యార్థులు గ్రామీణ ప్రజలను ఈ విషయంలో చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాదా ్యయులు ఎండి.అబ్దుల్ లతీఫ్, ఉపాధ్యాయులు రామనర్స మ్మ, పద్మ, శబానా, రాజు, గ్రాస్‌మేరీ, పరిమళమ్మ, ఏఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి వెంకటేశ్వరస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవములు

మేళ్లచెరువు మార్చి 28 ప్రభాతవార్త

స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం జరిగిన కళ్యాణ బ్రహ్మోత్స వ ఏర్పాట్ల సమావేశంలో ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు మాట్లాడుతూ ఈనెల 29వ తేది శుక్రవారం ఉదయం నుంచి ఏప్రిల్ 4వ తేది రాత్రివరకు 7 రోజులపాటు జరుగు 26వ కళ్యాణ బ్రహ్మోత్స వాలకు ఏర్పాట్లన్నీ సిద్ధం చేశామని, శ్రీశ్రీశ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చి న జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో శాస్రోక్ ంగా తిరుమల బ్రహ్మోత్స వ తరహాలో అన్ని దైవ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. 29 శుక్రవారం ఉదయం నవకలశ స్నపనము, నిత్యారాధనలు, అభిషేకములు, హారతులు, సాయంత్రం శ్రీవిశ్వక్సే నారాధన, పుణ్యాహవచన ం, రక్షాబంధనం, అంకురారోపణము, ధ్వజాది వాసము, 30వ తేది శనివారం ఉదయం తిరువీధి ఉత ్సవము, ధ్వజారోహణము, సహస్రకమలార్చన, అభిషేకములు, నిత్యపూర్ణాహుతి, సాయంత్రం శ్రీవిష్ణు సహ స్రనామ పారాయణములు, భేరీ పూజ, సకల దేవత ఆహ్వాన మహోత్స వాలు, 31 ఆదివారం ఉదయం లక్షకుంకుమార్చన, నిత్యపూర్ణాహుతి, అభిషేకములు, సాయం త్రం ఎదుర్కోళ్ల మహోత్స వం, హనుమత్ వాహనసేవ, 1వ తేది సోమవారం ఉదయం స్వామివారి, అమ్మవారి కళ్యాణ మహోత్స వాలు, భారీస్థాయిలో అన న్నప్రసాద వితరణ, సాయంత్రం నిత్యపూర్ణాహుతి, గరుడవాహన సేవలు, 2వ తేది మంగళవారం ఉదయం తిరువీధి ఉత్స వం, ప్రణయ కలహోత్స వం, నిత్య పూర్ణాహుతి, సాయంత్రం అశ్వవాహనసేవలు, దోపు ఉత్స వములు, 3వ తేది బుధవారం ఉదయం రథోత్స వములు, మహాపూర్ణాహుతి, శ్రీచక్రస్నానములు, సాయంత్రం శ్రీపుష్పయాగములు, ద్వాదశ ఆరాధన, ద్వాదశ అవరణము, భజన కోలాటములు, 4వ తేది గురువారం అష్టోత్తర శతకలశాభిషేకములు, వేద పండితులకు సన్మానములు, 7రోజులపాటు జరుగు కళ్యాణ బ్రహ్మోత్స వ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాలొ ్గని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి, అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆలయఅర ్చకులు కోరారు. ఈ సమావేశంలో మైహో ం పరిశ్రమ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ విస్తృత దాడులు..

### మూడు బైక్‌లు సీజ్, మూడు కేసుల నమోదు

### 80 కిలోల బెల్లం, 8 లీటర్ల సారా స్వాధీనం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 28 ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ లక్ష్మనాయక్ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది గురువారం వివిధ గ్రామాలలో విస్తృత దాడులు నిర్వహించి 3 కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు హేమ్లతండాకు చెందిన ధరావత్ బాల 8 లీటర్ల సారా హోరోహోండా గ్లామర్ బైక్ ద్వారా సరఫరా చేస్తుండగా పట్టుకొని బైక్ సీజ్ చేయడంతోపాటు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే గరిడేపల్లి మండలం మంగాపురంతండాకు చెందిన పేరబోయిన రాకేష్, కోదాడ మండలం బీక్యాతండాకు చెందిన భూక్య శాంతిలు హుజూర్‌నగర్ నుండి 80 కిలోల సారా తయారీ బెల్లం తరలిస్తుండగా వారి వద్దనుండి బెల్లం స్వాధీనం చేసుకోవడం జరిగిందని,. వీరికి బెల్లం అమ్మిన హుజూర్‌నగర్‌కు చెందిన వ్యాపారి నూకల భాస్కర్‌రావుపై కేసు నమోదు చేసిఅరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఇట్టి దాడులలో ఎస్ఐలు దివ్య, వెన్నెల, గోవర్ధన్, సిబ్బంది రుక్మారెడ్డి, నరేష్, ధనుంజయ్, రవి, నాగరాజులు పాల్గొన్నారు.






హుజూర్‌నగర్‌టౌన్, నేరేడుచర్లటౌన్, హుజూర్‌నగర్‌రూరల్

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్లటౌన్ మార్చి 28 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని ముకుందాపురం సబ్‌స్టేషన్ పరిధిలో కల్లూరు ఫీడర్ కింద ఈనెల 23న ఉదయం 8.30 నుండి 10.30 వరకు విద్యుత్ నిలిపివేస్తున ్నట్లు విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్లూరు ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున కల్లూరు, లాల్‌లక్ష్మిపురం గ్రామాలకు విద్యుత్ సుమారు 2 గంటలపాటు నిలిపివేస్తున్నందున ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

## నేత్రదాన కుటుంబ సభ్యులకు ఘన సన్మానం

నేరేడుచర్లటౌన్ మార్చి 28 ప్రభాతవార్త



ఈనెల 17న గరిణె పాండురంగయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన నేత్రాలను ట్రస్ట్‌కు దానం చేసిన కుటుంబ సభ్యులను గురువారం వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి ధనలక్ష్మి, కుమారులు వాసు, సతీష్‌లను శాలువాలతో సత్కరించారు. అనంతరం మిర్యాలగూడ డైమండ్ నేత్రనిధి సెక్రటరీ మిట ్లపల్లి విజయభాస్కర్, ఉప్పల రాంనరేష్‌లు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో వాసవి క్లబ్ సభ్యులు నటరాజ్, గోపాల కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## చిల్లేపల్లి చెక్‌పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీ

నేరేడుచర్లటౌన్ మార్చి 28 ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మండలంలోని చిల్లేపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు, రెవిన్యూ అధికారులు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేసి ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం మిర్యాలగూడ- కోదాడ రహదారిపై వచ్చీ పోయే వాహనాలలో నిబంధనలకు విరుద్ధంగా డబ్బు, మద్యం, బంగారం తరలించకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్లు టిఎంఎల్ నర్సి ంహారావు, అనిల్, వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా ప్రదీప్తి

నేరేడుచర్లటౌన్ మార్చి 28 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గ బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా నేరేడుచర్ల పట్టణానికి చెందిన సుంకరి ప్రదీప్తి ఏకగ్రీవంగా ఎని ్నకైంది. ఈనెల 21న నిర్వహి ంచిన బార్ అసోసియేషన్ ఎన్నికలలో ప్రదీప్తి ఎన్నికకాగా గురువారం ప్రమాణ స్వీకారం చేయించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్తి మాట్లాడుతూ నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక ్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

*తుంగతుర్తి, మార్చి 28 ప్రభాతవార్త:*

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో యువజన కాంగ్రెస్ పార్లమెంటు నాయకులు, టౌన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌రెడ్డిని అధిష్టానం ప్రకటనకు హర్షిస్తూ మిఠాయిలు పంపిణీ చేసి, విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌రెడ్డి గెలుపు తథ్యమని అన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపు సాధిస్తామని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల ప్రజా సంక్షేమాలు అమలు చేస్తారని అనానరు. మోదీ దేశాన్ని పరిపాలించడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ నాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓరిగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా



రాష్ట్ర కోఆర్డినేటర్ కొండరాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల అనిల్, బొంకూరి రమేష్, తడకమల్ల పరుశురాం, మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, యువజన కాంగ్రెస్ నాయకులు అక్కినపల్లి నరేష్, ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు దీప్లా నాయక్, భూక్య మధు, బానోతు బాలు, భూక్య మల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రెండు ఎడ్లు మృతి

*మోత్కూర్ ప్రభాతవార్త:*



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్ల బావి గ్రామానికి చెందిన సురేష్‌కు చెందిన రెండు ఎడ్లను తోలుకొని చెరువులోకి మంచినీరు తాగడానికి వెళ్లగా గురువారం సాయంత్రం ఎడ్ల బండి బోల్తాపడడంతో బండితో సహా రెండేళ్ల నీటిలో మునిగి గిత్తలు మరణించడం జరిగింది. వీటి విలువ సుమారుగా రూ.2 లక్షలుగా ఉంటుందని రైతు దబ్బుడి సురేష్ పాత్రికేయులకు తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనకు కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించింది. పేద కుటుంబానికి చెందిన రైతుకు నష్టం జరగడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు బీసీ

## రాజాపేట మండలంలో మెరిసిన మరో రెండు ఆణిముత్యాలు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలంలో మరో ఇద్దరు అమ్మాయిలు ఎంబిబిఎస్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. దూది వెంకటాపురం గ్రామానికి చెందిన గుడిశెల లక్ష్మణ్, అండాలు కూతురు అయిన గోడిశేల వందన ఎంబిబిఎస్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగా తాను ఖమ్మంలోని మమత కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అదేవిధంగా గోధుమ కుంట గ్రామానికి చెందిన శీలం సౌమ్య కరీంనగర్‌లోని ప్రతిమ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యని అభ్యసించారు. వీరిద్దరిని రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అభినందించారు. మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మిగతా జర్నలిస్టులు పాల్గొన్నారు

## 33వ జాతీయ జూనియర్ కబడ్డీ పోటీలకు చింతిరాల అమూల్య ఎంపిక

*చింతలపాలెం మార్చి 28 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతంలో పుట్టి పట్టుదలతో జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు మండలకేంద్రానికి చెందిన చింతిరాల అమూల్య తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకుఎంపిక కావడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్‌యాదవ్ ప్రకటించినట్లు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి తెలిపారు. బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో మార్చి 31నుండి ఏప్రిల్ 3వరకు జరగబోయే 33వ జాతీయ జూనియర్ కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా చింతలపాలెం నుండి చింతిరాల అమూల్య ఎంపిక అవడం జిల్లాకు గర్వకారణం అన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గెలుపొందిన హరినాథ్ గౌడ్

### -ఉపాధ్యక్షురాలుగా కలకుంట్ల జయ

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



గురువారం జరిగిన భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా బి.హరీనాథ్ గౌడ్, ఉపాధ్యక్షురాలుగా కలకుంట్ల జయ ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా కుక్కదువ్వు కృష్ణ ముదిరాజ్, సహాయ కార్యదర్శిగా మట్ట వెంకటేశ్వర్లు గౌడ్, సాంస్కృతిక కార్యదర్శిగా బొడ్డు కిషన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు రెండింటికీ గురువారం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా జిట్ట భాస్కర్ రెడ్డి, సహాయ అధికారులుగా ఐరేణి కృష్ణయ్య, సిద్ధు రాములు సమర్ధంగా ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా ఎన్నుకోబడిన భువనగిరి బార్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యులను శాలువాలు పూలదండలతో సన్మానించారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

*పాలకవీడు మార్చి 28 ప్రభాతవార్త*



దామరచర్ల గ్రామానికి చెందిన కందుల సైదిరెడ్డి సూచనల మేరకు పాలకవీడు మండలం మహంకాళి గూడెం గ్రామానికి చెందిన నన్నెపంగు మారతమ్మ భర్త ఆనందరావు తక్కువ ధరకు పిడిఎస్ బియ్యంను కొనుగోలు చేసి తన ఇంటిలో పోగుచేసి దామరచర్లకు చంద్రశేఖర్ ట్రాక్టర్‌లో పిడిఎస్ బియ్యంను అక్రమంగా తరలిస్తుండగా లోక్‌సభ ఎన్నికల విధుల్లో సాయంత్రం 6గం. సమయంలో వాహనాల తనిఖీలలో భాగంగా పట్టుబడి చేసి 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసి విచారణ చేపట్టనైంది.

## పారిశుద్ధ్యంపై అవగాహన సదస్సు

*పాలకవీడు మార్చి 28 ప్రభాతవార్త*

డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో ఆరోగ్యం, పారిశుద్ధ్యంపై అవగాహన సదస్సు పాలకీడు మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం సంస్థ యాజమాన్య పర్యవేక్షణలో సమీప గ్రామాల మహిళలకు, విద్యార్థులకు, పాఠశాల ఆడిటోరియంలో ఆరోగ్యం, పరిశుభ్రత, మరియు పారిశుద్ధ్య అవగాహన సదస్సును సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎస్.శ్రీనివాసరాజు, ఛీఫ్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావులు ప్రారంభించి ఆరోగ్య ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి నేరేడుచర్ల ప్రభుత్వ వైద్యులు పి.నాగిని ముఖ్య అతిధిగా విచ్చేసి సంబందిత విషయాలపై మహిళలకు, విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణ పద్ధతుల మీద, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థులకు ఐరన్, కాల్షియంవంటి విలువైన విటమిన్లు, శానిటరీ లిక్విడ్, ప్యాడ్స్, సబ్బులు, నాప్‌కిన్స్, డెటాల్‌లాంటి శానిటేషన్ వస్తువులతో కూడిన ఆరోగ్య సంరక్షణ కిట్లను పంపిణీ చేశారు.

## తుంగతుర్తి




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సన్నాహాక సమావేశాన్ని విజయవంతం చేయాలి

### -కొండమల్లేపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:*



నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సన్నాహాక సమావేశం ఈనెల 30న ఉదయం 11గంటలకు హుజూర్‌నగర్ నియోజకవర్గం మట్టపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్‌రెడ్డి తెలిపారు. 30న నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి, మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. ఎన్నికల సన్నాహాక సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి మండలం నుంచి అన్ని గ్రామ పంచాయతీల ముఖ్య నాయకులు అందరూ పార్లమెంటు సన్నాహాక సమావేశానికి తరలిరావాలని తెలిపారు. 30వ తేదీన బాలునాయక్ క్యాంపు కార్యాలయం నుంచి 8గంటల వరకు చేరుకోవాలని వారు కార్యకర్తలకు తెలిపారు. ఎంపీపీలు, జడ్పీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు విధిగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

*కొండమల్లేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:*



వేసవి కాలం దృష్ట్యా గ్రామాలల్లో మంచినీరు, విద్యుత్, తదితర సమస్యల తలెత్తకుండా చూడాలని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులకు సూచించారు. పార్లమెంటు ఎన్నికల నియామవళి అమలులో ఉన్నందున ఎలాంటి చర్యలు, తీర్మానం లేకుండా మండల సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో జడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు జాగటి సుమలతభాస్కర్, రమావత్ రాణిరాజునాయక్, నేనావత్ లక్ష్మీదాస్‌నాయక్, ఎంపీడీవో రాంరెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఏసిపి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

త్వరలో జరగబోయే పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా గురువారం కాజీపేట ఏసిపి పుప్పాల తిరుమల్ కమలాపూర్ ను పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల గురించి పోలీస్ స్టేషన్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు

## పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన కలెక్టర్

*గరిడేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్క అధికారి ఎన్నికల నియమావళికి అనుగుణంగా పనిచేయాలని ఎవరైన నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతతో తమ విధులను నిర్వహించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎంపిడివో వనజ, ఎంపివో మౌలానా, ఏపివో సురేష్, ఆర్ఐ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి పి.సురేష్, వరుణ్ తదితరులున్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

*అనంతగిరి ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లో భాగంగా అనంతగిరి మండలంలోని త్రిపురవరం జడ్పీహెచ్ఎస్ నందు 10వ తరగతి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. త్రిపురవరం సెంటర్ నందు 89 మందిని పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు.

## ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది శ్రీనివాసుల రాధాకృష్ణ మూర్తి(ఎస్ఆర్‌కే మూర్తి) ఎన్నికయ్యారు. గురువారం కోదాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో ఆయన 59 ఓట్ల మెజారిటీతో నాళం రాజన్నపై విజయం సాధించారు. మొత్తం 106 ఓట్లు పోల్ కాగా అందులో ఒక ఓటు చెల్లలేదు. ఎస్ఆర్‌కే మూర్తికి 82 ఓట్లు రాగా రాజన్నకు 23 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా క్రీడా కార్యదర్శిగా పోలురి హేమలత 18 ఓట్ల మెజారిటీతో, 1వ కార్యవర్గ సభ్యుడుగా దొడ్డ శ్రీధర్ 8 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి వెజెల్ల రంగారావు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీ పాషా, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లికార్జున రావులు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎస్ఆర్‌కే మూర్తి విజయం సాధించడంతో న్యాయవాదులు తమ అభినందనలు తెలిపారు.

## పెన్షనర్స్ భవన్‌లో సామూహిక జన్మదిన వేడుకలు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



విశ్రాంత ఉద్యోగులు సమస్యలకు దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో మార్చి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను గురువారం సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ.. ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కొరవడిన ఈరోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగ పడతాయి అన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు మల్లెంపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, పొట్ట జగన్మోహన్, చిగురుపాటి వరప్రసాద్ రావు, భ్రమరాంబ, శోభ, పందిరి రఘువరప్రసాద్, గడ్డం నరసయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి లేకుండ కృషి : ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్





– తాగునీటి కోసం 89.26 లక్షలు మంజూరు

– రోడ్ల నిర్మాణం కోసం 26.8 కోట్లు మంజూరు

*గరిడేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త*

మండలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గరిడేపల్లి ఎంపిడివో కార్యాలయంలో గురువారం ఎంపిపి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతు మండలంలో గ్రౌండ్ లెవల్ వాటర్ సర్వే కోసం హైదరాబాద్ నుంచి ప్రత్యేక టీం వస్తుందని వారు సర్వే చేసిన అనంతరం అన్ని గ్రామాల్లో బోర్లు వేయటం జరుగుతుందని తెలిపారు. తాగునీటి అవసరాలకోసం బోర్లు వేసేందుకు అవసరమైన నిధులను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేశారని తెలిపారు. మంత్రి సహకారంతో మండలంలోని రోడ్ల నిర్మాణం, లింకు రోడ్ల నిర్మాణం కోసం 26.8 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా తాగునీటి అవసరాలకోసం 89.26 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నీటి కోసం ఇబ్బందులు పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రస్తుత పరిస్థితులలో నీళ్లకోసం జనం రోడ్లపైకి రాకుండ రాజకీయాలకు అతీతంగా సమన్వ యంతో అందరు కృషి చేయాలని ఆమె కోరారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేవని సిబ్బం దికి ఆరు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేక పోతున్నారని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. చెరువులు ఎండిపోవటంతో ఖాళీగా ఉన్నాయని దీంతో గ్రామాల్లో చెరువులు ఆక్రమణకు గురవు తున్నాయని రాయినిగూడెం ఎంపిటిసి బాల్దారి సందీప్ తెలిపారు. గ్రామాల్లో చెరువులు ఆక్రమణకు గురికాకుండ అవసరమైన చర్యలను సంబంధిత అధికారులు వెంటనే చేపట్టాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు రేషన్‌కార్డు తప్పనిసరి చేయటంతో అర్హులైన అనేకమంది ఇబ్బందులు పడుతు న్నారని, అర్హులై ఉండి రేషన్‌కార్డులు లేక పోవడంతో వారికి ప్రభుత్వ పథకాలు వర్తించటం లేదని సర్వారం పిఏసిఎస్ ఛైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, అప్పన్నపేట ఎంపిటిసి ఇసాక్ తెలిపారు. అర్హులైన వారందరికి వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని లేనిపక్షంలో అర్హులైన వారిని గుర్తించి వారికి సంబంధిత అధికారులచే ధృవీకరణ పత్రాలను అందించి ఆరుగ్యారంటీ పథకాలను అమలు చేసి ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అప్పుడు అడుగకుండా కేవలం నాలుగునెలల కూడా కాకముందే ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని కాంగ్రెస్‌పార్టీకి చెందిన సభ్యులు వాగ్వివాదానికి దిగారు. రేషన్‌కార్డుల విషయంపై కొంతసేపు సభ్యుల మధ్య వాగ్వివాదం జరగటంతో ఎంపి డివో వనజ ఎజెండాలో లేని విషయాలపై చర్చ తగదని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన రాయినిగూడెం సహకార సంఘం ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణను ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో అధికార పార్టీకి చెందిన ఎంపిటిసిలు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, ఎంపిడివో వనజ, రాయినిగూడెం పిఏసిఎస్ ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసేందుకు ప్రజలు సిద్ధం - మహేష్‌గౌడ్





*గరిడేపల్లి,మార్చి 28 ప్రభాతవార్త*

రాహుల్‌గాంధీని వచ్చే ఎన్నికల్లో దేశ ప్రధానిగా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హుజుర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్‌గౌడ్ అన్నారు. గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ పాత్ర ఎంతో కీలకమైందన్నారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో భారీ మెజార్టీ సాధించడంలో యూత్ కాంగ్రెస్ చురుకైన పాత్ర పోషించాలని కోరారు. దేశానికి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యమన్నారు. గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జీ బచ్చలకూరి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బత్తిని రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు గుండు అశోక్, నరేష్, సుధాకర్, శ్రీను యాదవ్, గిరి, బాజీ,అశోక్,సాయి, వెంకట్, నర్సింహారావు, సతీష్, శ్రీను, దిలీప్, రామకృష్ణ, బుచ్చిబాబు, రవి, వెంకటేష్, నర్సయ్య, నాగరాజు, సాయి, చోటు, సతీష్‌తో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

## – సిఐ చరమందరాజు

*గరిడేపల్లి,మార్చి 28 ప్రభాతవార్త*

ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు కోరారు. మండలంలోని గరిడేపల్లి, రాయినిగూడెం, వెలిదండ, కొత్తగూడెం, పొనుగోడు గ్రామాల్లో గురువారం పారా మిలటరీ దళాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా పోలీస్ కవాతులో పాల్గొన్న ఆయన మాట్లాడుతు ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు అవకాశం ఇవ్వకుండా ఓటు వేసినపుడే నిజమైన ప్రజాప్రతినిధిని ఎన్నుకోవచ్చన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరు చైతన్యంతో తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులు, ఎస్ఐ–2 నరేష్, పారామిలటరీ సిబ్బంది, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంత రాష్ట్ర సరిహద్దు జిల్లాల యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి

పలు జిల్లా కలక్టర్లతో.. దాసరి హరిచందన,ఎస్ వెంకట్రారావు



**మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త :** మే 13న నిర్వహించనున్న లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల పాలన యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అయా జిల్లాల పాలన అధికారులు, పోలీస్ అధికారులు కోరారు. గురువారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వాడపల్లిలోని ఇండియన్‌సిమెంట్ సమావేశమందిరంలో నల్లగొండ, సూర్యాపేట, ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాల అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల అధికారుల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల విధుల్లో పాల్గొన్న రెవెన్యూ, పోలీస్ ఇతర జిల్లాస్థాయి ఉన్నతాధికారుల సమన్వయ సహకారంతో ఎన్నికల విజయవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలను కూడా సరిహద్దు చెక్‌పోస్టల వద్ద నిఘాను పెంచి సిసి కెమెరాల పర్యవేక్షణలో నిరంతరం అక్రమ మద్యం, నగదు, మత్తు పదార్ధాలు రవాణా జరగకుండా అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది సమర్ధవంతంగా, అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు రూ.4.5కోట్ల విలువ చేసే నగదు, మద్యం విలువైన ఆభరణాలను సీజ్‌చేసినట్లు జిల్లా పోలీస్ అధికారిణి చందనాదీప్తి తెలిపారు. నల్లగొండ,పల్నాలడు సరిహద్దు జిల్లాలల్లో 3 అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులు, నల్లగొండ-సూర్యాపేట జిల్లాలో సరిహద్దుల్లో 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24/7ప్రతిపాదికన పర్యవేక్షణలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని ముఖ్యంగా కెనాల్‌పాయింట్‌లు నాగార్జునసాగర్ చివరి అయకట్టు ప్రాంతంలో నిఘా ఎక్కువగా ఉండాలని, అదే విధంగా కృష్ణా నది పరివాహక ప్రాంతంలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరక అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివ మాట్లాడుతూ అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో పాటు, అన్నిశాఖల అధికారులు వాట్సప్ గ్రూపుల ఏర్పాటు చేయడమే కాకుండా సమాచార ఎప్పటికప్పుడు చేరవేయాలన్నారు. సూర్యాపేట, పల్నాడు ఎస్‌పిలు రాహుల్‌హెగ్డే, రవిశంకర్ మాట్లాడుతూ కృష్ణానది పరివాహక ప్రాంతంలో నది నుండి అక్రమంగా డబ్బు, మద్యం, మత్తు పదార్ధాలను రాకుండా అరికట్టేందుకు మూడు జిల్లాల సిబ్బంది సమన్వయంతో సమర్ధవంతం పనిచేయాలన్నారు. గుడుంబా వాటి వాటిని నిల్వ చేయకుండా అబ్కారిశాఖ ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. విధి నిర్వహణల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. అనంతరం మూడు జిల్లాల పాలనా అధికారులు, పోలీస్ అధికారులు, రవాణా, పౌరసరఫరాలవాఖ ఇతర శాఖ అధికారులతో కలిసి స్థానికంగా ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దుచెక్‌పోస్టును పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, పల్నాడు, సూర్యాపేట జిల్లాల రెవెన్యూ అధికారులు, మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, పోలీస్ అధికారులు, ఎక్సైజ్, జిఎస్టీ, ట్రాన్స్‌ఫోర్ట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

– కలెక్టర్ వెంకటరావు



**నేరేడుచర్లటౌన్ మార్చి 28 ప్రభాతవార్త :** ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ ్బందులు లేకుండా పకడ్బందీగా చర ్యలు చేపట్టాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకటరావు అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపాల్టీ పరిధిలోని విజయదుర్గ ఆలయం సమీపంలోని మంచినీటి ట్యాంక్ వద్ద పైప్‌లైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా తాగునీటికి సంబంధించిన బోర్లు, చేతిపంపులు, మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మతులు, మిషన్ భగీరథ సరఫరాలో ఎటువంటి లోపాలు రాకుండా చూడాలన్నారు. ఎక ్కడైనా సమస్యలు తలెత్తితే సత్వరమే పరిష్కరించాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయనవెంట మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, ఎంపివో విజయకుమా రి, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, మిషన్ భగీరథ డీఈ వెంకటరెడ్డి, ఏఈ మహేష్, ఏపిఎం శేఖర్, మున్సిపల్ ఏఈ స్వాతిరెడ్డి, ఆర్ఐ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు ప్రాధాన్యతపై అవగాహన కలిగించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్వీప్ అవగాహన ప్రచార కార్యక్రమాలలో భాగంగా గురువారం కలెక్టరేటు సమావేశ మందిరంలో దివ్యాంగులు, సీనియర్ సిటిజెన్స్‌తో జరిగిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరై ఓటు ప్రాధాన్యత, నైతిక ఓటింగ్‌పై వివరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఒక పండుగ లాంటిదని, అలాంటి పండుగలో మనమందరం భాగస్వామ్యులై అర్హాత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని, ఓటింగ్ శాతం పెరగడానికి మీరు కూడా ఒక కారణమని అన్నారు. దేశవ్యాప్త పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మన రాష్ట్రంలో నాలుగవ విడుత క్రింద వచ్చే మే నెల 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని, ఆరోజున మీరంతా ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని, మీ చుట్టుపక్కల వారికి కూడా ఓటు ప్రాధ్యాన్యత తెలిపి, వారు కూడా ఓటింగులో పాల్గొనేలా చేయాలని కోరారు. ఎన్నికల సంఘం సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలలో ర్యాంపుల వసతి కల్పించిందని, వాలంటీర్ల ఏర్పాటుతో వీల్ చైర్ వసతి కల్పించి ఓటింగ్ ఏర్పాట్లు చేసిందని, ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి రాలేని 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ అవకాశం కల్పించిందని, ఇంటి వద్ద నుండే ఓటు వేయాలనుకునే వారు ఫామ్ 12-డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, లేదా సాక్ష్యం యాప్ ద్వారా కూడా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చునని, అలాగే పోలింగ్ రోజున చూపులేని దివ్యాంగ ఓటర్లు ఓటు వేసేందుకు ప్రిసైడింగ్ ఆఫీసర్లు ఫామ్ 14-ఏ ద్వారా సహాయకునితో ఓటింగ్ అవకాశం కల్పిస్తారని, దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు ఉంటుందని తెలియజేస్తూ ఎలక్షన్ కమిషన్ అందించే అవకాశాలను ఉపయోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా నైతిక ఓటింగ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షా లోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, ఇన్చార్జ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి చంద్రకళ, సిడిపిఓలు స్వరాజ్యం, శైలజ, సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శెట్టి బాలయ్య, జిల్లా దివ్యాంగుల సంక్షేమ కమిటీ మెంబర్స్ ప్రకాశ్, నర్సింహులు, సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామివారికి స్వాతి నక్షత్ర ప్రత్యేక పూజలు







## స్వామివారి కొండ చుట్టూ కాలినడకన గిరి ప్రదక్షిణ చేసుకుని స్వామివారిని దర్శించుకున్న భక్తులు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని ఆలయ అర్చకులు శతకటాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. యాదాద్రిలో స్వాతి నక్షత్రం పురస్కరించుకొని ప్రతి స్వాతి నక్షత్రం రోజు భక్తులు స్వామివారి కొండ చుట్టూత కాలినడకన గిరి ప్రదక్షణ చేసుకొని స్వామివారిని దర్శించుకోవడంతో సకల కష్టాలు తొలగిపోయి మంచి జరుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ సందర్భంగా ప్రతి స్వాతి నక్షత్రానికి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి కొండ చుట్టూ గిరీకారీక్షలు చేసుకొని స్వామివారిని దర్శించుకుంటారు.. స్వామివారి ఆలయంలో నిత్య ఆరాధనలు, నిత్య కళ్యాణాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకొని స్వామి వారి నిత్య కళ్యాణంలో పాల్గొని స్వామివారిని సేవించుకున్న భక్తులు. స్వాతి నక్షత్రం ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఆలయ ఏఈఓ రఘు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



